నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 26 జూన్ 2023

కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్‌ను అధికారుల సందర్శన



నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టును ఆదివారం జనరల్ మేనేజర్, సేఫ్టీ కార్పొరేట్ గురువయ్య, రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సాంబయ్య, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస్. ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి ఎల్ ప్రసాద్ సందర్శించారు. సేఫ్టీకి సంబంధించిన సూచనలు చేశారు. ఓసిత్రీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కేటికే ఓసిత్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్, ప్రాజెక్టు మేనేజర్ భాను ప్రసాద్,ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, సర్వేర్ మన్నన్, గని అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయాన్ని సందర్శన



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా వారికి రాజగోపురం ముందు అర్చక స్వాములు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడి రాంరెడ్డి శ్యాంసుందర్ దెవ, కాలేశ్వరం ఎంపీటీసీ రేవెళ్లి మమత స్వామి వారిని సన్మానించారు. అర్చకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

బేడ బుడగ జంగాల అభివృద్ధికి కృషి

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బేడ బుడగ జంగాల అభివద్ధి కోసం అన్ని విధాల కషి చేస్తానని పంచాయ తీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం ఎంపీపీ తూర్పా టి చిన్న అంజయ్య ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల కులస్తులతో కలిసి హన్మ కొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో మంత్రి దయాకర్‌రావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ బెడ బుడగ జంగం కుల సంఘం నాయకుల కోరిక మేరకు ఆ కులస్తులు శుభకార్యాలు, వివాహాలు చేసుకో వడానికి తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమ్మాపురం రోడ్డులో ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ఎకరం10గుంటల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.2కోట్ల మంజూరు చేసినట్లు తెలిపారు. బేడ బుడగ జం గాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే అన్ని కులాలు అభివద్ధి చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను బేడ బుడగజంగాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ కౌన్సిలర్లు తూర్పాటి సంగీతా రవి, పేర్ల యమునా జంపన్న, నరుకుటి గజానంద్, ఏఎంసి డైరెక్టర్ అల్లం అర్జున్ రాజ్, నాయకులు కిన్నెర పాండు,గంధం గోపాల్, కిన్నెర శ్రీనివాస్,వెంకటాచలం,తూర్పాటి నాగరాజు,కిన్నెర గురువయ్య, తూర్పాటి వెంకన్న, లింగామల్లు,తూర్పాటి నిలేష్, తూర్పాటి సతీష్, సాయి ముఖేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఆధారాలు లేవని కేసు నమోదు చేయట్లేదు : సర్పంచ్ నవ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

పోలీసులు తగిన ఆధారాలు లేవని (ఎఫ్ఐఆర్) కేసు నమోదు చేయలేదని సర్పంచ్ ఎమ్మెల్యే నవ్య ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలిస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య అనుచిత వ్యాఖ్యలకు గత బుధవారం ఆయనతోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసిన విషయం విధితమే. ఈ విషయం పై ఇప్పటివరకు కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోలేదని స్థానిక సీఐ ఒంటేరు రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వారి అనుచరులైన స్థానిక ఎంపీపీ నిమ్మ కవిత రెడ్డి, ఆయన పిఏ శ్రీనివాస్, మాట్లాడిన మాటలను సిఐకి ప్రత్యక్షంగా వినిపించినట్టు చెప్పానరు. ఇందుకు ఆయన ఈ కేసు సంసిద్ధంగా మారిందని,తగిన పూర్తి ఆధారాలు ఇచ్చిన మేరకే కేసు నమోదు చేస్తామని చెప్పినట్టు తెలిపారు. ఎమ్మెల్యే అతని పిఏ,ఎంపీపీ స్వయంగా తమను మభ్య పెట్టడానికి మాట్లాడిన మాటలను స్వయంగా వినిపించినప్పటికీ, కేసు నమోదు చేయకపోవడం ఎమ్మెల్యే హుకుం అర్థమవుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నానని అన్నారు. ఆయన రూ.25 లక్షలు గ్రామాభివృద్ధికి ఇస్తానని చెప్పారని, ఇప్పటివరకు ఇచ్చిన దాఖలు లేవని తెలిపారు. నా భర్తగా నా ఇంట్లో విధులు, బాధ్యతలు నిర్వహిస్తూ, నాకు న్యాయం చేయడానికి తన భర్త వచ్చారని, తను ఇందులో పాల్గొనడం నేరమేనని అన్నారు. ఇప్పటికైనా తనకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఇదే విషయమై పిఏ శ్రీనివాస్‌ను ప్రశ్నించగా చట్టం తన పని తాను చేసుకోపోతుందని, ఇందులో తాము మాట్లాడిందేమీ లేదని సమాధానమివ్వడం గమనార్హం.





ఉపాధి మార్గాలను అన్వేషిస్తాం

తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణా - మట్టెవాడ

తూర్పు నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో పరిశ్రమల ఏర్పాటుకు కషి చేస్తు ఉపాధి కల్పనకు తోడ్పాటందిస్తానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ మేదరి వాడలో డిఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ , ఆర్యవైశ్య మిత్ర బందం ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన సుమారు 60మందికి సర్టిఫికెట్స్ ప్రదానోత్సవంతోపాటు ఆర్యవైశ్య మహిళలకు ఆషాఢమాసం సందర్భంగా గోరింటాకు సంబురాలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యె కంప్యూటర్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ ప్రదానం చేసి ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య మిత్రబందం ఆధ్వర్యంలో అందించిన కంప్యూటర్ శిక్షణ కార్యక్రమంను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు. మహిళలు,ప్రజలు అన్నిరంగాల్లో ముందు ఉండేలా తాము సహాయసహకారాలు అందిస్తామని అన్నారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కషి చేసి ఉపాధి కల్పనకు మార్గాలను అన్వేషిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మిత్రబందం జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్,నాగేంద్రబాబు,మోహన్ రావు,సతీష్,అల్లాడి వీర భద్రయ్య,పరమేశ్వర్, కళావతి,స్వరూప,ధనలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

పేరుకే మేజర్ జీపీ

చినుకు పడితే రోడ్లన్ని చిత్తడే....
అధిక లోడ్ మట్టి లారీలతో ఇబ్బందులు
చర్యలు తీసుకోని పాలకులు

నవతెలంగాణ-ధర్మసాగర్

చినుకు పడితే చిత్తడే అన్న చందంగా మేజర్ గ్రామపంచాయతీ ధర్మసాగర్ గ్రామం మారింది. ఇటీవల కురిసిన తొలకరి కొద్దిపాటి వర్షానికే రోడ్డంతా బురదమయమై చిత్తడి చిత్తడిగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోతోందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు మార్గంలో భారీ లోడ్‌తో వాహనాలు ఇసుక, కంకర లోడ్లతో నిత్యం రవాణా కొనసాగుతుండడంతో సమస్య తీవ్రమవుతోంది. తాత్కాలికంగా మరమ్మతులు చేయిస్తున్నా సమస్య మాత్రం పరిష్కారం కావట్లేదు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వడ్డెర, యాదవ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు సందర్భాలలో భారీ వాహనాలు నడపొద్దని ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీనికి తోడు మట్టి మాఫియా ఈ ప్రాంతం నుండి రాత్రి నుండి మొదలుకొని తెల్లార్లు వరకు నిత్యం మట్టి రవాణా కొనసాగిస్తున్నారు. దీంతో రోడ్లు మరింత అధ్వానంగా తయారవుతున్నాయని, ఎవరూ పట్టించుకున్న నాధుడు లేకపో వడం దురదష్టకర మని వాపోతున్నారు. మట్టి మాఫియాను అరికట్టాలని స్వ యంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా రెవెన్యూ, మైనింగ్ ఉన్నతాధి కారులు మట్టి మాఫియా చేతుల్లో చిత్తవుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. తొలకరి వర్షానికే నడవలేని పరిస్థితి నెలకొందని, భారీ వర్షాలు పడితే పరిస్థితి వర్ణణాతీతం అని చెబుతు న్నారు. జిల్లాలోనే మేజర్ గ్రామపం చాయతీ, రాష్ట్రస్థాయిలో అవార్డులు రివార్డులు చెప్పుకోవ డానికి మాత్రమే నని, కానీ రోడ్ల పరిస్థితి మాత్రం దారు ణంగా ఉందని పలువురు గుసగుసలాడుతున్నారు. ఈ ప్రాంతం నుండి పోయే ఏ రాజకీయ నాయకుడు పట్టించు కోవట్లేదని, అధికారులు పట్టించుకోవట్లేదని పేర్కొంటు న్నారు. పెద్ద పెద్ద మట్టి లారీలు, గ్రానైట్ లారీలు పీచర టు నారాయణ గిరి నుండి వచ్చిన క్రషర్ హెవీ లోడ్ లారీలతో ఇబ్బందులు పడుతున్నామని, చర్యలు తీసుకుని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





రోడ్డు గుంతల్లో పడిపోయిన ఘటనలున్నాయి



అంతుచిక్కని మట్టి మాఫియా తో భారీ వాహనాలు పగలు, రాత్రంతా నడుస్తున్నాయి. దీంతో ఈ ప్రాంతం గుంతల మయమై, ఎక్కడ ఎంత లోతు ఉన్నదో తెలియక వద్దులు గొంతులో పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేయాలి.

-శాతబోయిన రమేష్,
గొర్ల మేకల పెంపకం దార్ల జిల్లా అధ్యక్షులు

నిత్యం ఏదో ఘటన జరుగుతోంది



ఈ ప్రాంతం గుండా ముఖ్యంగా 2 వీలర్ పై ప్రయాణించే వాహనదారులు రాత్రి వేళలో ఎటు వెళ్ళాలో తెలియక చాలా సార్లు కింద పడిపోయిన సంఘటనలు ప్రతిరోజు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో గుంతలలో నీరు నిలవడం వల్ల వాహనదారులు ఎటు వెళ్ళాలో తెలియక అయోమయానికి గురైతు గాయాలపాలు అయిన సంఘటనలు ఉన్నాయి. వెంటనే ఈ ప్రాంతాన్ని మరమ్మతులు చేయాలి.

-సాతబోయిన సంపత్, యాదవ సంఘం సభ్యులు

శాశ్వత పరిష్కారం చూపాలి



ఎన్నిసార్లు మట్టి పోయించి, మరమ్మతులు నిర్వహించిన ఈ ప్రాంతానికి ఫలితం లేకుండా పోతుంది. శాశ్వత మార్గాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించాలి. ఈ రోడ్డు మార్గంలో నడిచే వాహనాలు కరాబవుతున్నాయి. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఈ ప్రాంతాన్ని మరమ్మతులకు నిధులు కేటాయించామని చెప్పారు. పనులు మాత్రం ఇప్పటివరకు ప్రారంభించలేదు.

-బెల్లం ప్రేమ్‌కుమార్, శ్రీకష్ణ యాదవ సంఘం యూత్ ప్రెసిడెంట్



నవశకానికి నాంది భారత రాష్ట్ర సమితి

మాజీ ఎంపి సీతారాం నాయక్

నవతెలంగాణ- దంతాలపల్లి

ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో ఉప ప్రాంతీయ పార్టీగా మొదలైన టిఆర్ఎస్ పార్టీ ప్రస్థానం గాంధేయ మార్గంలో రాష్ట్రాన్ని సాధించుకుని అతి పెద్ద ప్రాంతీయ పార్టీగా అవతరించిందనీ మహబూబాబాద్ జిల్లా మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ నేత కేసిఆర్ నాయకత్వంలో అధికారంలోకి వచ్చి.. తెచ్చుకున్న కొత్త రాష్ట్రం అనతి కాలంలోనే దేశానికే ఆదర్శంగా నిలిచి రాష్ట్రంలో ప్రజా,రైతు సంక్షేమ పరిపాలన యావత్ దేశం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. రైతులు,పేదలు రెండు కళ్ళుగా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వాన్ని యావత్ భారతావని ప్రజలు బలంగా కోరుకుంటునరన్నారు. రైతు బంధు,రైతు భీమా,24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్,కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్,ఆసరా పెన్షన్లు,దళిత బంధు, తదితర వాటితోపాటు సంక్షేమం లాంటి ఎన్నో సంస్కరణల పథకాలతో తెలంగాణను అభివృద్ధిలో కేసీఆర్ పరుగులు పెట్టించాడన్నారు. దేశ రాజకీయాల్లోకి వస్తే తమ ప్రాంతంలో కూడా తెలంగాణ లాంటి అభివృద్ధి జరుగుతుందని వివిధ రాష్ట్రాల ప్రజలు బహిరంగంగానే అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ కేసిఆర్‌ను ఆహ్వానిస్తున్నారన్నారు. లౌకిక దేశాన్ని మత విద్వేశంతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ వైఖరి పట్ల,బీజేపీ మోడీ పాలన పట్ల దేశప్రజలు విసుగు చెందారన్నారు. బీజేపీ ఇచ్చిన ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతూ,నిత్యావసరాల ధరలు పెంచుతూ,ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అన్ని వర్గాల దేశ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. యావత్ దేశాన్ని అదోగతి పాలుజేసిందన్నారు. యావత్ దేశ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి కేసిఆర్ భారత్ రాష్ట్ర సమితి" తో దేశ రాజకీయాల్లోకి రావడం హర్షణీయమన్నారు. కచ్చితంగా బీఆర్ఎస్ దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దాట్ల సర్పంచ్ రవీందర్, గండి వెంకట్ నారాయణ, భాస్కర్,దర్శనం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

గణప సముద్రం చెరువు నీటిని వదలాలి

ఆయకట్టు రైతుల డిమాండ్

నవతెలంగాణ-గణపురం

గణపసముద్రం చెరువు నీటిని వదిలిపెట్టాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడుతూ ఆరుద్ర కార్తీ వచ్చిందని చెరువు నీటిని వదలడం వల్ల తాము ముందస్తుగా వరి నార్లు పోసుకుంటామన్నారు. వర్షాలు పడి చెరువులు నిండిన తర్వాత వరి నార్లు పోసుకోకపోవడం పంటలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఈ వర్షాకాలం సీజన్‌లో ముందస్తుగా వేసుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఐబి అధికారులు నీటిని వదిలితే తాము వరినారు పోసుకుంటామన్నారు అధికారులు స్పందించి నీటిని వదిలిపెట్టాలన్నారు. ఈ విషయం ఐబీ ఈఈకి మెమోరాండం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు సిరిగినేని బాబురావు, మార్క మొగిలి, చందర్ గౌడ్, గొర్రె బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాగు చట్టాలపై రైతులకు అవగాహన ఉండాలి

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి నవీన్‌రావు

నవతెలంగాణ -పాలకుర్తి

సాగు చట్టాలపై రైతులకు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి నవీన్‌రావు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో రైతులకు సాగు చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో నవీన్ రావు పాల్గొని మాట్లాడారు. సాగు చట్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకే అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను ప్రారంభించి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకొని మొక్క నాటారు. మహా భాగవత గ్రంథకర్త బమ్మెర పోతన సమాధిని సందర్శించి పూల వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ అనే అంశంపై నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్ సొసైటీ ఆధ్వర్యంలో హలంపట్టి నాగలి దున్నిన మహా భాగవత గ్రంథకర్త బమ్మెర పోతన పుట్టిన స్వగ్రామం నుండే మొట్టమొదటిగా రైతు అవగాహన సదస్సును ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. డబ్బులు లేక న్యాయ సహాయం పొందులేక ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయ సేవ సంస్థ స్థాపించడం జరిగిందన్నారు. మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరూ ఈ సహాయం పొందవచ్చు అని అన్నారు. ఎలాంటి కేసులు ఉన్న ఈ సంస్థ ద్వారా పరిష్క రించుకోవచ్చని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సాగు చట్టాలపై అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ ప్రారంభించినట్టు తెలిపారు. రైతులకు ప్రభుత్వం నుండి అందుతున్న సేవలు అందుతున్న చట్టాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అన్నారు. అందుకోసం పారా లీగల్ సిబ్బందిని నియమించామన్నారు.సుమారు 124 రైతు చట్టాలు ఉన్నాయని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు ఎక్కడైనా మోసపోతే వెంటనే సంస్థలను సంప్రదించాలని సూచించారు.న్యాయ సేవ సంస్థ ద్వారా వివిధ రకాల సేవలు అందుతున్నాయని వినియోగదారుల ఫోరం కూడా అందుబాటులో ఉంటుందన్నారు. దశలవారీగా దేశవ్యాప్తంగా ఈ అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.రైతులకు సంబంధించిన భూ సమస్యలు విత్తన సమస్యలు వ్యాపార సమస్యలు ఏ విషయాల పైన న్యాయ సేవ సంస్థలు సంప్రదించాలని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండ ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ ,నల్సార్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీకృష్ణదేవరాయ, రైతు చట్టాల డైరెక్టర్ సునీల్, గోవర్ధన్ రెడ్డి, ఎం.విక్రమ్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, బమ్మెర, పాలకుర్తి గ్రామాల సర్పంచ్లు జలగం నాగభూషణం, విరమానేని యాకాంతరావు, తహసిల్దార్ భూక్య పాల్‌సింగ్‌నాయక్, పారా లీగల్ వాలంటీర్స్ ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





కొనసాగుతున్న ఏరువాక

కాలం నెల వెనుకకు పోయిందటున్న రైతులు

నవతెలంగాణ-వేలేరు

గత మూడు, నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు వేలేరు మండల వ్యాప్తంగా కొందరు రైతులు దుక్కులు దున్నుతున్నారు. ముందే దుక్కులు దున్నుకున్న రైతులు విత్తనాలు వేస్తున్నారు. కొంతమంది రైతులు నెలరోజుల కాలం వెనుకకు పోయిందటున్నారు. తీవ్ర ఎండలతో సతమతమైన ప్రజలు వర్షా లవల్ల వాతావరణం చల్లబడడంతో చల్లధనాన్ని ఆస్వాదిస్తున్నారు. రెండుమూడు రోజులు గెరువిస్తే దుక్కులు దున్నుకునే అవాశముంటుందని కొంతమంది రైతులు అంటున్నారు. మరికొంతమంది ఇంకా రెండుమూడు రోజులు వర్షాలు పడితే భూమి ఇంకా చల్లబడుతుందని, అప్పుడు విత్తిన విత్తనాలు మంచిగా మొలకెత్తుతాయనే భిన్న అభిప్రాయాలు రైతుల్లో వ్యక్తం అవుతోంది. ఏది ఏమైనా తొలకరి జల్లులతో మండలవ్యాప్తంగా ఏరువాక కొనసాగుతోంది.

కష్టపడి పని చేస్తే రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

కష్టపడి పని చేస్తే రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ జాతీయనేత, ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ములుగు పట్టణ అధ్యక్షులుగా చింత నిప్పుల భిక్షపతి,పట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా ఎల్లావుల అశోక్,బీసీ సెల్ మండల అధ్యక్షులుగా పొడాల ఓం ప్రకాష్‌ను ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో కర్ణాటక ఫలితాలు పునరావృతం కావడం ఖాయమని అన్నారు. అనంతరం నియామక పత్రాలు తీసుకున్న చింత నిప్పుల భిక్షపతి, ఓం ప్రకాష్, ఏళ్ళావుల అశోక్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో పదవులు కట్టబెట్టిన ఎమ్మెల్యే సీతక్కకు, సహకరించిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి ఎంపీటీసీ మవురాపు తిరుపతిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్ యసం రవి కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,శర్ఫొద్దిన్, గండ్రత్ విజయకర్ జగ్గాని రఘువీర్,జక్కుల సాంబయ్య బొడ రఘు,ఓడ రాజు,సర్వర్ సలీం,జాఫర్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు, యువజన కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి కౌడగాని వెంకటేశ్

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని టీపీసీసీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జీ గండ్ర సత్యనారాయణరావు, యువజన కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జీ కౌడగాని వెంకటేష్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్ అధ్యక్షతన జిల్లా యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. వచ్చే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు కష్టపడి సైనికుల్లా పని చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారానికి రాహుల్ గాంధీ గారు చేపట్టిన భారత్ జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. త్వరలో నిర్వహించబోయే రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ పోటీలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ కు సంబంధించిన బ్రోచర్ ను జీఎస్సార్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ఉడుత మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, రూరల్ యూత్ ప్రెసిడెంట్ తోట రంజిత్, నగునూరి రజినీ కాంత్, రాకేష్, కిషోర్ రెడ్డి, హఫీజ్, భాస్కర్ నాయక్, గణపురం మండల ఎంపీపీ కావటి రజిత-రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ముఖ్య నాయకులు అంబాల శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





జూలై 3న సామూహిక సత్యనారాయణ వ్రతాలు

టీటీడీ ధర్మప్రచార పరిషత్

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జూలై నెల మూడో తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కష్టా కాలనీ గీతా మందిర్‌లో ఉచితంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక గీతా మందిర్లో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ భూపాలపల్లి ధర్మాచార్యులు, గీతా మందిర్ వ్యవస్థాపకులు ఇలపండి రాఘవేంద్ర రాజు, ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు గూడూరు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లెక్సీ, పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 3న ఆషాడ శుద్ధ గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీనాజీపేట వేద పాఠశాల ప్రధానాచార్యులు నరహరి శర్మ, భూపాలపల్లి మున్సిపాలిటీ ఐదో వార్డ్ కౌన్సిలర్ ఉడుత సరోజన, పల్లెర్ల లలిత, సుకుమారి, మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బండ శ్రీనివాస్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌ను ఆదివారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమునూరి జక్కయ్య, మండల ఉపాధ్యక్షులు చకినారపు చందు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మోతె సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వారు కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్ హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల కాలంలో నిర్మించిన అత్యద్భుతమైన కట్టడం అని అన్నారు. తెలంగాణలోని ప్రతి ఎకరాకు నీరు అందించే ఈ ప్రాజెక్టును రైతులకు అంకితం చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు.

తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రూప్-4 సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రూప్ - 4 సెంటర్ పరీక్ష కేంద్రాన్ని నియమించినట్లుగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వనపర్తి కుమార స్వామి ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు జూలై1 తేదీన గ్రూప్ - 4 పరీక్షలు రాయడానికి 280 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 10 గం నుంచి మధ్యాహ్నం 12-30 తిరిగి 2-30 సాయంత్రం 5-00గంటల వరకు ఉంటుందని అన్నారు. హైస్కూల్ లో గ్రూప్-4 పరీక్ష సెంటర్ గా ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడిగా చింతనిప్పల భిక్షపతి

పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏళ్ళవుల అశోక్

బీసీ సెల్ మండల అధ్యక్షునిగా పొడాల ఓం ప్రకాష్

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షునిగా ములుగు పట్టణానికి చెందిన చింతనిప్పుల బిక్షపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏళ్లవుల అశోక్,బిసి సెల్ మండల అధ్యక్షుడి గా పొడాల ఓం ప్రకాష్ లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదివారం నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయడంకా మోగించుడు ఖాయమని అన్నారు.అందుకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం చేయడం కోసం పటిష్టమైన నాయకత్వాన్ని ఏర్పాటులో భాగంగా ఉత్సవాంతులకు, యువకులకు పదవులు కట్టబెట్టి పార్టీని ముందుకు తీసుకువెళ్లే దిశగా కషి చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే ములుగు పట్టణ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, బిసి సెల్ మండల అధ్యక్షులు నియమకం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ములుగు పట్టణ అధ్యక్షునిగా నియమితులైన చింతనిప్పుల బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత కట్టబెట్టినందుకు ములుగు పట్టణంలోని కార్యకర్తల, నాయకులను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. తమకు ఈ పదవులు కట్టబెట్టిన ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకులఅశోక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేంద్ర గౌడ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు భానోత్ రవిచందర్, వివిధ అనుబంధ సంఘాల నాయకులకు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పిడిసిల్ల జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో నాటి పదవ తరగతి విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 1996?97లో 10వ తరగతి చదువుకొని వివిధ రంగాలలో స్థిరపడ్డ నాటి పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయతను చాటుకున్నారు. నాడు చదువు చెప్పిన గురువులను మెమెంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మయ్య, ఉపాధ్యాయులు వెంకట్ రాజాం, డి వి ఎస్ చారి, ఎంపిటిసి దండ వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ -కాటారం

కాటారం మండలంలోని రేగుల గూడెం గ్రామపంచాయతీలోని కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్ కమిటీ, కాంగ్రెస్ గ్రామ కమిటీలను మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా నంది శశి కుమార్, ఉపాధ్యక్షులుగా సోదరి క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శిగా జనగాం మహేష్, కంబాల వంశవర్ధన్, కార్యదర్శి మేకల రవి, సంయుక్త కార్యదర్శి ఎల్లవేన మధుకర్, కోశాధికారి ఆకుదారి చంటి, ప్రచార కమిటీ కన్వీనర్ జనగం రాజబాపు, గ్రామ కమిటీ అధ్యక్షులుగా తూటి నారాయణ, ఉపాధ్యక్షులుగా కల్వపల్లి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా పిల్ల మని నరేష్, సంయుక్త కార్యదర్శిగా దుర్గం సుధాకర్, కోశాధికారిగా కుమ్మరి నాగేష్, కిసాన్ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పిల్ల మరి రమేష్, ఉపాధ్యక్షులుగా వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా మంథని ఇందూర్, సంయుక్త కార్యదర్శిగా కల్వపల్లి గట్టయ్య, కోశాధికారిగా సోదారి రాజమల్లు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునురి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వంశివర్ధన్ రావు , డీసీసీ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, డీసీసీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మి రెడ్డి, సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, కుంభం రమేష్ రెడ్డి, కుమ్మరి అశోక్ తదితరు పాల్గొన్నారు



మహేష్‌కు అవార్డు

నవతెలంగాణ-మహదేవపూర్

క్రాంతి జ్యోతి మహిళ సాధికారత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో వండర్‌బుక్ ఆఫ్‌రికార్డ్స్ భారత ప్రతినిధి బింగ్గి నరేందర్‌గౌడ్, స్వచ్ఛంధ సేవ సంస్థ వ్యవస్థాపకులు రజిని రుద్రమ్మ, బలగం మూవీ యాక్టర్స్‌తో ఆదివారం పరకాల పట్నంలో మహాదేవపూర్‌కు చెందిన కాళేశ్వరం దేవస్థానం ఈఓ మహేష్ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ఆదమరిస్తే అంతే...!

వాహనాలు పడిపోతున్నా పట్టించుకోరా!

సరిగాలేని 163వ జాతీయ రహదారి మార్జిన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

వాహనాలు పడిపోతున్నాయి ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. అయినా పట్టించుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని పసర నుండి తాడువాయి వరకు 163వ జాతీయ రహదారి పరిస్థితి అధ్వానంగా ఉంది. ఈ జాతీయ రహదారిపై డిటి లేయర్లు పోయడంతో రహదారి ఎత్తు పెరగడం వల్ల సైడ్ ప్రాంతాల్లో లోతు ప్రాంతంగా మారి వాహనాలు ఎక్కి దిగే సమయంలో ప్రమాదాలకు గురై పడిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో డ్రైవర్లు గాయపడడంతోపాటు వాహనాలు కూడా దెబ్బతిని యాజమాన్యం కోలుకో లేకుండా పోతున్నారు. ఈ రహదారిపై ఇటీవల రఫ్ లేయర్ స్మూత్ లేయర్‌ల పేరుతో రెండు వరుసల బిటిని పోయడం వల్ల సుమారు కొన్ని ప్రాంతాల్లో ఫీటు ఫీటున్నర ఎత్తుకు రహదారి అయింది. రాత్రి వేళల్లో ఎదురుగా వస్తున్న వాహనాల లైట్ ఫోక్స్ లో ద్విచక్ర వాహనాలు కార్లు తదితర వాహనాలు రహదారి దిగి ఎక్కే క్రమంలో తరచు ప్రమాదాలకు లోనవుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం పసర గ్రామంలోని చర్చి ప్రాంతంలో ఒక దాన్యం లారీ కూడా రహదారి దిగి ఎక్కుతున్న గ్రామంలో బ్యాలెన్స్ చెదిరి ఒరిగి పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. లారీ వేగంగా లేకపోవడం వల్ల స్వల్ప గాయాలతో డ్రైవర్ బయటపడ్డాడని వేగంగా ఉంటే ప్రమాద తీవ్రత మరో విధంగా ఉండేదని స్థానికులు అంటున్నారు. నెలలు దాటుతున్న ఈ పరిస్థితిపై అధికారులు ఎందుకు దష్టి సారించడం లేదని ప్రజలు అంటున్నారు. ద్విచక్ర వాహనదారుల ఇబ్బందులు మరీ తీవ్రంగా ఉన్నాయని రాత్రిపూట మరింత ప్రమాద భరితంగా ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రహదారికి ఇరువైపులా సైడ్ మొరం తోలించి చదును చేసి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నట్లు తెలుపుతున్నారు. ఆలస్యం జరిగినా కొద్దీ ప్రమాదాల తీవ్రత అంతకంతకు పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజల ప్రాణాలపై ప్రభుత్వానికి అలసత్వం పనికిరాదని అధికారులు ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనులు ప్రారంభించాలని అంటున్నారు. రహదారికి ఇరువైపులా సైడ్ మొరం పోయాలని లేనియెడల ఎక్కడ పడిపోతామొనన్న భయం డ్రైవర్లను వాహన యజమానులను వెంటాడుతుందని ఆందోళన చెందుతున్నారు..



ద్విచక్ర వాహనాలు కూడా ఎక్కలేని పరిస్థితి

163వ జాతీయ రహదారిపై పసర నుండి తాడువాయి వరకు ఆటోలు ద్విచక్ర వాహనాలు కార్లు వీటి నుండి కిందకు దిగితే మళ్ళీ వెంటనే ఎక్కి పరిస్థితులులేవు. వాహనాల కింది భాగం రహదారి దాకిడికి దెబ్బ తింటున్నాయి. పలువురు ప్రమాదాల బారినపడి గాయాలపాలు అవుతున్నారు. వీటిని అత్యవసర పనిగా గుర్తించి వెంటనే రహదారికి ఇరువైపులా సైడ్ మొరం పోసి ప్రమాదాలను నివారించాలి.



గుగులోతు సమ్మయ్య, ఆటో డ్రైవర్ మొద్దులగూడెం



అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పేద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు. మండలంలోని అడ్వాలపల్లి (పెద్దతుండ్ల) మాజీ సర్పంచ్ అజ్మీరా చంద్రు నాయక్ మాతృమూర్తి సాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం జెడ్పి చైర్మన్ పరామర్శించి ఓదార్చారు. మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు అయిబ్ ఖాన్, పెద్దతుండ్ల సర్పంచ్ విజయ నాగేశ్వర రావు, యూత్ నాయకులు బాలాజీ, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మీరా సమ్మయ్య నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు అజ్మీరా శంకర్, నాయకులు బండారి సమ్మయ్య, నల్లాల బుచ్చయ్య, దల్ సింగ్, అడ్వల రాజు, బానోత్ సమ్మయ్య, రాజేందర్, ఇప్ప రవీందర్, భానోత్ సమ్మయ్య, ఇప్ప కృష్ణకర్, అజ్మీరా రాజు, శ్రీదర్, నార సమ్మయ్య, జక్కుల లక్ష్మణ్, తోట బాపు, నార రవి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలను మందుకు, మాంసానికి బానిస చేసిన కేసీఆర్

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ ప్రజలను మందుకు మాంసానికి కేసీఆర్ బానిస చేశాడని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన 9సంవత్సరాలు పూర్తిచేసుకున్న సంధర్భంగా ఏర్పాటు చేసిన "ఇంటింటికి బీజేపీ" కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు సుభాష్ కాలనీ 18 వ వార్డు గాంధీనగర్ కాలనీలలో పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధూసూదన్‌రెడ్డి శక్తి కేంద్రం ఇన్‌చార్జి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై ఇంటింటికి వెళ్లి సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాలను వివరించారు. మహాజన్ సంపర్క్ అభియన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల22 నుండి30 వరకు ప్రతిరోజు బూత్ పరిధిలో 100 కుటుంబాలను కలిసి మోదీ 9ఏండ్ల పాలనలో సాధించిన అద్భుతాలను ప్రజలకు వివరిస్తున్నట్టు తెలిపారు. పార్టీ ఆదేశానుసారం భూపాల పల్లి నియోజకవర్గ పరిధిలోని సుభాష్ కాలనీలో 100కుటుంబాలను కలిసి కరపత్రాలు పంచి, డోర్ స్టిక్కర్లు అంటించి ప్రతి ఒక్కరి మొబైల్ నుండి 9090902024 నంబర్ కి మిస్ కాల్ ఇప్పించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. తెలంగాణ అభివద్ధి కేవలం భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి, అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి , అర్బన్ ఉపాధ్యక్షులు కోరే సుధాకర్, కరివేద మనోహర్ రెడ్డి గారు జిల్లా ప్రచార కార్యదర్శి మండల రఘునాథ్ రెడ్డి, అర్బన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాంపల్లి కుమార్ , అర్బన్ కోశాధికారి కంచం నరసింహమూర్తి మీడియా సెల్ ఇంచార్జ్ కనుకుంట్ల నరేష్, బూత్ అధ్యక్షులు తాండ్ర హరీష్, సిలువేరు కార్తీక్ , చింత కింది అఖిల్ , వట్టెం తిరుపతి , తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపీ..

గణపురం : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన 9సంవత్సరాలు పూర్తిచేసుకున్న సంధర్భంగా ఏర్పాటు చేసిన బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై ఇంటింటికి వెళ్లి సేవా,సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాల పై వివరించారు. మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు అరుణ, నాయకులు జెట్టి శివ, నరేష్ , రాజు, శివ, మొగిలి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం లోని మదన పెల్లి గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ కొర్ర భీం సింగ్,మరో కానిస్టేబుల్ కొర్ర జయ సింగ్, ములుగు పట్టణ కేంద్రానికి చెందిన ఒజ్జల కొమురయ్య,పైడాకుల మల్లేష్ ఇటీవలే మరణించారు. వారి చిత్ర పటం వద్ద కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క ఆదివారం నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య, పొరక బ్రదర్జి, యాక రాజు తదితరులు పాల్గొన్నారు.

75 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దేశ ప్రతిష్ట దిగదర్చారు

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు

నవతెలంగాణ - ములుగు



75 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దేశ ప్రతిష్ట దిగదర్చారని బీజేపీ నేత, వర్ధన్నపేగ మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జూన్ 25 ఎమర్జెన్సీ దే చీకటి రాజ్యం పురస్కరించుకొని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ 1975 జూన్ 25న ఇందిరా గాంధీ ఎన్నికలు చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిన సందర్భంగా ఇంద్ర గాంధీ పదవి కాపాడుకోవడానికి దేశానికి ఎమర్జెన్సీటీ ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ ఎమర్జెన్సీ కాలంలో దాదాపు రెండు సంవత్సరాలుగా ప్రతిపక్ష రాజకీయ నాయకులను ఉద్యమ నాయకులను ఎక్కడికిక్కడ అరెస్టులు చేసి నిర్బంధాలు చేసి చీకటి రాజ్యంగా దేశాన్ని పరిపాలించారని అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నాడు కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు చీకటి రాజ్యాన్ని తెచ్చిపెట్టారని అన్నారు. పేరు చివరన గాంధీ అని పెట్టుకొని దేశ ప్రజలను నేటికీ మోసం చేస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని నరేంద్ర మోడీ ముందు స్థానంలో ఉంచితే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్లి భారతదేశం అవమానపరిచే విధంగా ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఎమర్జెన్సీ రోజుల్లో ఇందిరాగాంధీ భారత అత్యున్నత న్యాయ స్థానాన్ని తుంగలో తొక్కి భారత రాజ్యాంగాన్ని పౌరుల హక్కులను భంగం కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలించిందని అన్నారు. దేశం కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో లేదు గల్లీలో లేదు రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక సెల్ కన్వీనర్ మురళి మనోహర్ ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా నాయకులు భూక్య జవహర్ లాల్, కిసన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జినుకల కష్ణకర్ రావు, జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, మండల అధ్యక్షులు జక్కుల కుమార్, తదితరులు పాల్గొన్నారు.



భూమి ఆక్రమించడం అవాస్తవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన అడ్డూరి రమ భూమిని ఆక్రమించుకున్నట్లుగా వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని ఇదే గ్రామానికి చెందిన మందపెల్లి శ్రీధర్ తెలిపారు.ఆదివారం మండలంలోని కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రమను తాను భూ సమస్యపై బెదిరించినట్లు వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు. కొందరు కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి సంపాదించిన వంశ పారంపర్యంగా వస్తున్న భూమిని మాత్రమే తనకు అన్ని విధాలుగా రికార్డులు ఉన్నాయని, ఈ భూమి విషయంలో కోర్టుకు వెళ్లిన క్రమంలో తనకు అనుకూలంగా జడ్జిమెంట్ సైతం వచ్చినట్లు తెలిపారు. ఇట్టి భూమిపై గ్రామంలో ఉన్న చోటామోటా నాయకులు కావాలనే రమను వాటర్ ట్యాంక్ ఎక్కించినట్లు తెలిపారు. రికార్డుల ప్రకారం తనకు న్యాయం చేయాలని శ్రీధర్ సంబంధించిన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

గోపా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్‌గా బుర్ర సునీతగౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్





గోపా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్‌గా జిల్లా యువజన క్రీడాశాఖ అధికారిని బుర్ర సునీత గౌడ్ నియమితులయ్యారు. ఆదివారం గోపా రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల రమేష్ గౌడ్ నియమత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర సునీత గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని గౌడ కులస్తులకు, గౌడ సమాజానికి వారి అభివద్ధికి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గీత కార్మికులు ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్టీ మోకులు అదనాతన టెక్నాలజీ తో ఇవ్వాలని రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ గౌరవ పల్లె రవికుమార్‌గౌడ్‌ను కోరారు. తన నియమకానికి సహకరించిన గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, గోపా గౌరవ అధ్యక్షుడు వడ్ల వేణుగోపాల్‌గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్ర కుమారస్వామి ,జిల్లా కో -కన్వీనర్ బుర్ర సదానందంగౌడ్ , జిల్లా కో -కన్వీనర్ పెరుమాండ్ల తిరుపతిగౌడ్ , గౌడ సంఘం అధ్యక్షులు కొల రాజమల్లు గౌడ్, గోపా యువజన నాయకులు బుర్ర రాకేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం నాయకులు మటురి రవీందర్ గౌడ్, గౌడ సంక్షేమం సంఘం అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం నాయకులు తాటి అశోక్ గౌడ్, గౌడ సొసైటీ అధ్యక్షుడు, పిఎసిఎస్ డైరెక్టర్ పులి వేణు గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాద ఘటన నుంచి మృత్యుంజయుడిగా..

తల్లి దండ్రులు, అక్కను కోల్పోయిన అక్షయ్‌రాజ్

నవతెలంగాణ-ఆత్మకూర్



ఘోర రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను, అక్కను కోల్పోయి మృత్యు ఒడి నుండి మృత్యుంజేయుడుగా బయట పడ్డ అక్షయ్‌రాజ్ గాథ వర్ణణాతీతం. అక్క, బావ అల్లుడు కోడలుతోపాటు తల్లి దండ్రులతోపాటు డ్రైవర్ అనుముల ఆకాష్‌తో కలిసి ఉల్లాసంగా మేడారం వనదేవతల దర్శనానికి వెళ్లారు. వరంగల్ నుండి ములుగు జిల్లా మేడారానికి వెళ్లి దర్శనం అనంతరం వస్తుండగా ఆదివారం ఉదయం ఆ కుటుంబాన్ని వేగంగా వచ్చిన లారీ కాటేసింది. జాతీయ రహదారి పై వారి కారును ఢీకొట్టడంతో తండ్రి అనుముల నర్సింహా స్వామి (52),బావ వెల్దండి సాంబరాజు (40) చెల్లెలు వెల్దండి ఆకాంక్ష (26) మేనకోడలు వెల్దండి లక్ష్మి ప్రసన్న (06) కారులోనే చిక్కుకొని మృతిచెందారు. తల్లి రాజశ్రీ,అనుముల అర్పిత చెల్లెలు గాయాలతో బయటపడ్డారు. కాగా వారి అల్లుడు అక్షయ్ రాజ్, కారు డ్రైవర్ అనుముల ఆకాష్ మృత్యుఒడి నుంచి బయటపడ్డారు. కండ్ల ముందే కుటుంబీకులు మృతిచెంది ఉండడం చూసిన అక్షయ్‌రాజ్ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇది చూసిన స్థానికులను కలచివేసింది. ఆ ప్రాంతమంతా విషాదచాయలు అలుముకున్నాయి. ఎంతో సంతోషంగా కుటుంబీకులతో గడిపి వస్తుండగా ఇలా ఘటన జరగడం ఊహించుకోలేదని అక్షయ్‌రాజ్ బోరున విలపించాడు.

రాజకీయంగా ఎదుర్కోలేకనే... ఆరోపణలు చేస్తున్నారు

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్



నన్ను రాజకీయంగా ఎదుర్కోలేకనే శిఖండి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య విమర్శించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో జానకిపురం సర్పంచి నవ్య, ప్రవీణ్ సమావేశం నిర్వహించి మాట్లాడిన మాటలకు స్థానిక విలేకరికి చరవాణిలో ఆయన మాట్లాడారు. వాస్తవానికి నా వయస్సు రిత్యా బిడ్డ వరుస ఉన్న జానకిపురం సర్పంచ్ నవ్య ఈ విధంగా నాపైన అనుచిత వ్యాఖ్యలు చేయ డానికి ముఖ్య కారణం కొందరు ఆడిస్తున్న రాజకీయ లబ్ధి కోసమే అని ఆరోపించారు. నిజానికి మీడియా ప్రతినిధులు ప్రశ్నించినప్పుడు తనపై ఉన్న రెండు ఆరోపణలు వివరించామని చెప్పారు. అవి గ్రామ అభివృద్ధి కోసం మాట్లాడిన మాటలను కల్పితంగా చూపిస్తూ తనపై లేనిపోని ఆరోపణలు చేయడం ఆమెకు తగదని వివరించారు. ఇప్పటికైనా కొందరు రాజకీయ లబ్ధి కోసం ఆడిస్తున్న ఆటలో పావులుగా కాకుండా నాయకుల్లాగా ఉండాలని ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన పులి, జనార్ధన్, మతి చెందగా మతుని కుటుంబ సభ్యులకు ఆదివారం చెల్పూర్ టాక్టర్, డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్. 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ, కార్యక్రమం లో, అధ్యక్షులు, కావటి, రవీందర్, పురుషోత్తం, రాజయ్య, రాజు, శంకర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా బిల్డర్ అధ్యక్షులు తిరుపతిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-పరకాల



పరకాల పట్టణానికి చెందిన ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి ఇటీవలకాలంలో ఉమ్మడి జిల్లా బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం పట్ట ణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ సోద అనిత-రామకృష్ణ పాల్గొని తిరుపతిరెడ్డిని సన్మానించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మా ర్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, తది పాల్గొన్నారు.

టీజేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఎస్కే.జావేద్

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ జనసమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే.జావేద్ నియామకమయ్యారు. ఈమేరకు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జావేద్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి చురుకైన పాత్ర పోషిస్తున్న జావేద్ నర్సంపేట పట్టణానికి చెందిన వాడు. జావేద్ ఇప్పటి దాకా టీజేఎస్ జిల్లా కోఆర్డినేటర్‌గా కొనసాగుతున్నాడు. ఈ పదవీ బాధ్యతలు అప్పగించినందుకు గాను కోదండరాం, అంబటి శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

శరత్ ఐ హాస్పిటల్ 30 వసంతాలు పూర్తి

హన్మకొండలో నూతనంగా రెండు క్లినిక్‌లు ప్రారంభం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కంటి సంరక్షణలో ప్రఖ్యాతిగాంచిన శరత్ మాక్సివిజన్ హాస్పిటల్ 30వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం హనుమకొండలోని అలంకార్ జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు నూతన క్లినిక్‌లు కాంటూర్‌విజన్, మయూపియ క్లినిక్ లనుప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ కొత్త క్లినిక్‌లో శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ అందించే కంటి సంరక్షణలో ఘననీయ పురోగతిని సాధించిందని తెలిపారు. కొత్త క్లినిక్‌లో శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ అందించే కంటి సం రక్షణలో గణనీయ పురోగతిలో సాధించిందని విప్లవాత్మక కాంటౌరా విజన్, లాసిక్, స్మైల్ వంటి సంప్రదాయ ప్రక్రియల కాంటౌరా విజన్ దృష్టిని సరిదిద్దడమే కాకుండా కార్నియల్ లోపాలను పరిష్కరిస్తుంది. ఫలితంగా షార్పర్, ఉన్నతమైన ఆధారం లభిస్తుందని సూచించారు. స్పెక్స్ రిమూవల్ ప్రొసీజర్ల కోసం యూఎస్ ఎఫ్డీఏచే ఆమోదించబడిన కాంటూరా అత్యున్నత స్థాయి భద్రతను కలిగి ఉంటుందన్నారు. ఈకొత్త క్లినిక్‌లు శరత్ ప్రయాణంలో మరో మైలురాయిని అధిగమించిందని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అసాధారణమైన కంటి సంరక్షణ సేవలను అందించడంలో తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. అంతేకాకుండా బ్లేడ్ రహితం, నొప్పి రహితంకు ఇంజెక్షన్లు, బ్యాండేజ్‌లు లేదా ఆసు పత్రిలో చేరాల్సిన అవసరం లేకపోవడం వంటి ఆప్రయోజనాలను అందిస్తుంది. రోగులు కళ్లద్దాలు లేకుండా మెరుగైన దృష్టితో నడవవచ్చని తెలిపారు. శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్, 1993లో డాక్టర్ సి.శరత్ బాబుచే స్థాపించబడింది. ఇది వరంగల్‌లో ఎన్ఏ బీహెచ్ సర్టిఫైడ్, క్యూసీ ఆమోదిత కంటి ఆస్పత్రి అని తెలిపారు. 25 సంవత్సరాల అనుభవంతో డాక్టర్ సి.శరత్ బాబు సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం ఒక మిలియన్ రోగులకు చికిత్స అందించారు. అధునాతన పద్ధతులను ఉపయోగించి 1 లక్ష కంటిశుక్లాల శస్త్రచికిత్సలు చేశారు.మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ తో కలిసి 50 సంవత్సరాల విస్తృత అనుభవాన్ని మిళితం చేస్తూ శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్‌గా సేవల ందిస్తున్నారని ఆయన తెలిపారు. మెడికల్ రైటీనా, సర్జికల్ రెటీనా, గ్లకోమా, పీడియాట్రిక్ అప్తాల్మాలజీ, స్క్వింట్ సర్వీసెస్, ఓక్యులోప్లాస్టిక్ సర్వీసెస్, డ్రై ఐ క్లినిక్ వంటి ప్రత్యేక కంటి సేవలను అందిస్తూ మార్గదర్శకులుగా ఉన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో ఉచిత కంటి శస్త్రచికిత్సలు, ప్రాథమిక కంటి సంరక్షణ కోసం విజన్ సెంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా సమాజానికి గణనీయమైన కృషి చేశారన్నారు. శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ డాక్టర్ శరత్‌బాబు మాట్లాడుతూ మయోపియా క్లినిక్ ప్రారంభించడం అనేది పిల్లలలో పెరుగుతున్న మయో సమస్యను పరిష్కరించడంలో నూతన అధ్యాయం మొద లైందని తెలిపారు. మయోఫియాకు సంపూర్ణ, ఎవిడెన్స్ ఆధారిత చికిత్స అందిం చడంలో వారి ప్రయత్నాలకు మద్దతుగా నిలవడం సంతోషదాయకమన్నారు. శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటలోని మయోఫియా క్లినిక్ అత్యాధునిక సాంకే తికతను కలిగి అనుభవజ్ఞులైన వైద్యులు, ఆఫ్రో మెట్రిస్టులతో పిల్లలు, యువకులకు క్లినిక్ తాజా పరిశోధన ఆధారిత చికిత్స ఎంపికలు, వ్యక్తిగతీకరించిన రస్ అసెస్‌మెంట్ ఉపయోగించడం ద్వారా మయోఫియా రాకుండా నిరోధించడానికి లక్ష్యంగా పెట్టుకుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎస్కే వేలు చైర్మన్, మాక్స్ విజన్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్ సీఈఓ వీవీఎస్ సుధీర్, మాక్స్ విజన్ గ్రూప్ ఐ హాస్పిటల్ డాక్టర్ శరత్‌బాబు, మేనేజింగ్ పార్ట్‌నర్ శరత్ మ్యాక్స్ విజన్ హై హాస్పిటల్ డాక్టర్ అన్నపూర్ణ రిఫ్లెక్టివ్ సర్జన్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



నవతెలంగాణా-మట్టెవాడ

ఓరుగల్లు నగరంలో శ్రీభద్రకాళి శాకాంబరి ఉత్సవాలు అంగరంగ వైభ వంగా జరుగుతున్నాయి. ఈఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజుఅమ్మవారి ఉత్సవ మూర్తులకు కాళీక్రమాన్ని అనుసరించి ఇచ్ఛాశక్తిని ఉగ్రామాతగాను జ్ఞానశక్తిని శివ దూతీమాతగాను అలంకరించి పూజారాధనలు జరిపారు. శనివారం జరిగిన ఉత్సవాలలో తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నవీన్‌రావు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన జస్టిస్ నవీన్‌రావుకు ఆలయ ప్రధానా ర్చకులు శ్రీభద్రకాళి శేషు పూర్ణకుంభంతో మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. ముందుగా వల్లభగణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంపజేశారు. పూజలనంతరం ఆలయ మహా మండపంలో ప్రధానార్చకులు వేద పండితులు,అర్చకుల, వేదవిద్యార్థులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి తీర్థప్ర సాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హను మకొండ, వరంగల్ జిల్లా న్యాయ మూర్తులు కృష్ణమూర్తి, రాధాదేవీ ఇతర న్యాయ మూర్తులు తదితరులున్నారు

ఆరెకుల విద్యార్థులకు ప్రేరణ పురస్కారాలు

నవతెలంగాణ-నడికూడ



ఆరె సంక్షేమ సంఘం నడికూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు లోకటి నగేష్ అధ్యక్షతన ఆరె కుల విద్యార్థుల ప్రేరణ పురస్కార సన్మాన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చినఆరెకుల విద్యార్థులను,వారితల్లి దండ్రులను శాలువాలు, మేమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు, ఉపా ధ్యక్షుడు కొల్లూరి కండెరావు, ముఖ్యసలహా దారులు పేర్వాల లింగమూర్తిలు హాజరయ్యారు. ఈసందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు భవి ష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక ధైర్యవంతుడు, అతని ఏకైక లక్ష్యం స్వరాజ్య స్థాపన శివాజీ మహారాజ్ ప్రజలలో బానిసత్వ ఆలోచనను అంతం చేసి, తన ప్రజలను నిరంకుశ పాలన నుండి విముక్తి చేసి స్వేచ్ఛ వాయు వులను అందించిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ఉపాధ్యక్షులు బచ్చాటి మోహన్‌రావు, కార్యదర్శి చౌల్ల రామారావు, ప్రచార కార్య దర్శి మోకిడే రంజిత్, బాదరగాని రాకేష్ ఎండీగ రాజేశ్వర్ రావు, లోకటి శ్రీనివాస్, కుడ్ల నారాయణ రావు, వాంకే రాజు, తోర్నే అనిల్, మోకిడే రాజు, శ్రీనివాస్ కులబంధువులు, తదితరులు పాల్గొన్నారు.

తండాలను జీపీలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దీ

ఎమ్మెల్యే ధర్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలి.. మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-సంగెం





తండాలను గ్రామపంచాయతీలుగా చేసి అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసిఆర్ దని, మండలంలోని తండాల అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయి స్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం మండలంలోని చింతలపల్లి నుండి వీఆర్ఎస్‌తండా వరకు, ముమ్మిడివరం వరకు నుండి వీఆర్ ఎస్ తండా వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పల్లారుగూడ, మొం డ్రాయి, ముమ్మిడివరం గ్రామాలలో ప్రధాన రహదారులను, అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గిరిజన తండాలను పంచాయతీలుగా చేసి అభివృద్ధి చేస్తూ, మహిళలకు తోబుట్టువులాగా అండగా నిలుస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీ ఆర్ అని అన్నారు. పరకాల నియోజకవర్గానికి గిరిజన భవనాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రూ.2000 పెన్షన్ ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని, దేశాన్ని పాలిస్తున్న నేతల రాష్ట్రంలో కూడా రూ.700 పెన్షన్ ఇస్తున్నారన్నారు. రైతును రాజుగా చూడాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ మహిళలకు గౌరవం తెచ్చామన్నారు. కులవృత్తులను అభివృద్ధి పరచడం కోసం లక్ష రూపాయల పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. పరకాల అంటే ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టితో అభివృద్ధిలో ముందు వరసలో ఉంచుతున్నారన్నారు. మీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఏమి అడిగినా ముఖ్యమంత్రి చేస్తారని కితాబిచ్చారు. పరకాల నియోజ కవర్గానికి ధర్మారెడ్డి దొరకడం ఒక వరమని అన్నారు. మనసు పెట్టి ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడు ధర్మారెడ్డి అని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో ధర్మారెడ్డికి లక్ష మెజార్టీ తగ్గకుండా చూడాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు ప్రజల సహకారంతో నియోజకవర్గంను ముందంజలో ఉంచామన్నారు.నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరే విధంగా చేస్తున్నామన్నారు. మంత్రి రాథోడ్ నియోజకవర్గంకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి చైర్మన్ మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే చల్లా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసారన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో మన ప్రధాన లక్ష్యం నీళ్లు, నిధుల, నియామకాలు వాటిని సాధించి తెలంగాణ రాష్ట్రం దేశంలో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందన్నారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందించిన ఘనత ముఖ్య మంత్రిదన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు ఉండాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని ప్రతి గ్రామానికి నిధులు కేటాయించారని, పరకాల నియోజ కవర్గంలోని గ్రామంలో రోడ్లు పూర్తి చేసుకొని ఇప్పుడు వ్యవసాయ భూముల దగ్గరకు రోడ్లు వేసుకుంటున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు వేల్పుల కుమారస్వామి, బొమ్మ వెంకటేశ్వర్లు, దొమ్మటి సంపత్, సర్పంచ్‌లు బుచ్యా నాయక్, కక్కర్ల కుమారస్వామి, ఇజ్జగిరి స్వప్నఅశోక్, ఇండ్ల రవికుమార్, ఎంపీటీసీలు పావని, వీరమ్మ, రాణి, సుమలత, మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి, నాయకులు కక్కెర్ల సదానందం, మొగిలి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

ప్రారంభించిన తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ తెలంగాణ హైకోర్టు జడ్జి పి.నవీన్ రావు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కే.రాధాదేవి, ఎం.కష్ణమూర్తిల సమక్షంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యాలయంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు జడ్జి పి.నవీన్ రావు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి పి.నవీన్‌రావు మాట్లాడుతూ నల్సార్ విశ్వవిద్యాలయం, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, లీగల్ ఎంపవర్‌మెంట్ అండ్ అసిస్టెంట్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. ఈ దేశంలోని రైతులకు రైతు చట్టాలపై అవగాహన కల్పించడం చాలా కీలకమని పేర్కొన్నారు. రైతు సంబంధిత చట్టాలను రైతులకు తెలియజేసే లక్ష్యం కోసం అగ్రీ లీగల్ క్లినిక్‌ను ప్రారం భిస్తున్నట్లు తెలిపారు. రైతుని వినియోగదారునిగా సుప్రీంకోర్టు నిర్ధారించింది. రైతు తనకు సంబంధించిన నష్టాన్ని కూడా అడిగేటువంటి హక్కు కలిగి ఉన్నారనే చట్టాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఎరువులు, విత్తనాలు అమ్మేటువంటి కంపెనీలు తిరిగి రైతుల నుండి ఉత్పత్తిని కొనుగోలు చేసేలా రైతు లిఖిత పూర్వకంగాగాని, ఒప్పంద పత్రం ద్వారా గాని విత్తన, ఎరువు కంపెనీలను డిమాండ్ చేయవచ్చు అనే విషయం రైతుకు తెలియాల్సి ఉందని తెలిపారు. వ్యవ సాయ ఆధారిత రంగంలో ఉన్న విద్యార్థులు ఈ అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ యొక్క ఉద్దేశాన్ని రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంలో ముందుండి విజ యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సెక్రటరీ ఎస్.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉండే ప్రాథమిక హక్కుల గురించి వివరించారు. లోక్ అదాలత్, లీగల్ సర్వీసెస్ చట్టం గురించి విపులంగా విశదీకరించారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను ప్రతి జిల్లాలో, గ్రామ గ్రామాలలో ఏర్పాటు చేసేలా, రైతులకు వారి హక్కుల పట్ల పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు. దేశంలో ఏడు లక్షల గ్రామాలున్నాయని, ఈగ్రామాలలో న్యాయసేవా అథారిటీలు, వ్యవసాయశాఖలు, స్వచ్ఛంద సంస్థలు కాని ఇలాంటి సదస్సులు నిర్వహిస్తే రైతులకు చట్టం గురించి తెలుస్తుందన్నారు. రైతులకు భూమి, వ్యవసాయచట్టాలపై అవగాహన కలిగితే వారి కష్టాలు, నష్టాలు తీరుతాయని లీఫ్స్ ప్రెసిడెంట్ ఎం.సునీల్ అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ ఎస్.గోవర్ధన్‌రెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కే.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి, నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీకృష్ణదేవరావు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు జె.ఉపేందర్‌రావు, బి.శ్రీనివాసులు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, లీఫ్స్ ప్రెసిడెంట్ ఎం.సునీల్‌కుమార్, వరంగల్, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఇ.ఆనంద్ మోహన్, శ్యాంసుందర్‌రెడ్డి, డీసీపీలు జిల్లా అగ్రికల్చర్ ఆఫీ సర్స్, వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్రభుత్వ వ్యవసాయ శాఖ విద్యార్థులు, వాగ్దేవి అగ్రికల్చరల్ కళాశాల విద్యార్థులు, న్యాయ శాఖ విద్యార్థులు, చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల స్థలాల సాధనకై సిక్స్ మెన్ కమిటీ

త్వరలోనే సొసైటీలో లేని జర్నలిస్టుల జాబితా

టీడబ్ల్యూ జేఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్



నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాల జాబితా కోసం సిక్స్‌మెన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా టీడబ్ల్యూ జేఎఫ్ అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ ప్రకటించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకై గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. అనంతరం ఇళ్ల స్థలాల సాధన కోసం టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్ సమన్వయకర్తగా సిక్స్ మెన్ కమిటీ వేశారు. ఈ కమిటీలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, టీయూడబ్ల్యూజే 143 హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, టీయూడబ్ల్యూజే ఐజేయు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య ఉంటారని తెలిపారు. అలాగే ఈసిక్స్‌మెన్ కమిటీ 10 రోజుల్లోగా ఇళ్ల స్థలాలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా నిర్ణయించారు. కాకతీయ, ఏకశిలా సొసైటీలకు సంబం ధించిన సభ్యుల జాబితాను సిక్స్‌మెన్ కమిటీకి వెంటనే అందించాలని సమా వేశంలో తీర్మానం చేశారు. రెండు హౌసింగ్ సొసైటీలలో లేని వర్కింగ్ జర్న లిస్టుల పేర్లతో జాబితాను వెంటనే తయారు చేసి ప్రభుత్వానికి అందించాలని, జాబితా రూపొందించడం కోసం పలు పత్రికలు, ఛానెళ్లలో పనిచేస్తున్న బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించే ప్రక్రియ ఆరుగురు సభ్యుల సమన్వయ కమిటీ చూసుకోవాలని, ఆ కమిటీకి సహాయకంగా మరో 15 మందితో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే 143 హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకపు సుభాష్, టీయూడబ్ల్యూజే ఐజేయు హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, వరంగల్ కార్యదర్శి దుర్గాప్రసాద్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే వరంగల్ తూర్పులో అభివృద్ధి

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో ఈనియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని, వైద్య రంగంలో ఆరోగ్య తెలంగాణగా ముందుకుపోతున్నామని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం 38వ డివిజన్‌లో సుమారు రూ.70లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన ఖిలా వరంగల్ మండలంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో రూ.3800 కోట్లతో కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మును పెన్నడు చూడని విధంగా ఓరుగల్లు తూర్పు అభివృద్ధి వడివడిగా అడుగులు వేస్తున్నామన్నారు. వాడ వాడనా సీసీరోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసుకుంటున్నామని, విద్య, వైద్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందంజలో ఉందని, పేదల మధ్య కలెక్టరేట్ ఏర్పాటు చేసుకున్నామని, 24 అంతస్తుల మల్టీసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దసరాకు అందుబాటులోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలో ఏడు గురుకులాలు ఏర్పా టు చేసుకొని ఒక్కో విద్యార్థికి 1,20,000 రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకుని ఈ క్యాంపును ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి కట్టమళ్లు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాళి ప్రసాద్, వరంగల్ డా అధ్యక్షులు డాక్టర్ వద్దిరాజు రాకేష్, కార్యదర్శి సనత్ కుమార్, ట్రెజరర్ డా మహమ్మద్ అజీత్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగానికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బీమా తరహాలో నేతన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తూ, చేనేత రంగానికి పెద్దపీట వేస్తున్నారని చేనేత సొసైటీ ఉపాధ్యక్షులు బాసాని సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అందజేసిన నేతన్న బీమా బాండ్లను ఆదివారం కార్మికులకు అందజేశారు. చేనేత కార్మికులు అకాల మరణం చెందినట్లయితే రూ.ఐదు లక్షల బీమా వర్తింప చేయడం సంతోషకరమన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, దిడ్డి ప్రభాకర్ పాల్గొన్నారు.

మేరు సంఘం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణా-మట్టేవాడ



వరంగల్ తూర్పు 34వ డివిజన్ శివనగర్‌లో మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తాళ్ళ సంపత్ కుమార్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అడుహక్ కమిటీ కన్వీనర్ తాళ్ల సంపత్ కుమార్ మేరు సూచన మేరకు ఆదివారం వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం,34వ డివి జన్‌లో జరిగిన మేరు కుల సంఘం సమావేశం లో వరంగల్ తూర్పు నియోజకవర్గం 34వ డివిజన్ మేరుసంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్, మేరు ఎన్నికల పరిశీలకులు కర్నె రవీందర్ మేరు, ఎన్నికల అధికారి గూడూరు బాలాజీ మేరులు ప్రకటించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల ఇంచార్జ్‌లు పెండ్యాల హరిప్రసాద్, కర్నె రవీందర్, గూడూరు బాలాజీలు మాట్లాడుతూ మేరు కులస్తులు తమ కుల వృత్తి అయిన టైలర్ పని పై ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఇవ్వబోతున్న ఒక లక్ష రూపాయల బీసీ ఆర్థిక సహాయాన్ని మేరు కులస్తులందరికి వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఇతర బీసీ కులాలకు ఇచ్చిన విధంగానే 50 సంవత్సరాలు వయసు ఉన్న మేరు కులస్తులకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ స్కూల్స్‌లలో యూనిఫామ్ కుట్టే పనిని స్థానిక మేరు సంఘాలకే ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 34వ డివిజన్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు నూతన కమిటీ, సంఘం అధ్యక్షుడు గా మాడిశెట్టి శ్రీనివాస్ మేరు , ప్రధాన కార్యదర్శిగా ఓదెల ప్రభాకర్ మేరు, కోశాధికారిగా ఓదెల రమాదేవి మేరు, ఉపాధ్యక్షులుగా గూడూరు శంకర్, మాడిశెట్టి సత్యనారాయణ, గూడూరు సత్యనారాయణ, ఓదెల రాజేష్ నిర్వాహక కార్యదర్శులుగా ఓదెల రవి, రాయబారపు లత, గూడూరు శ్వేత, రామగిరి లలితను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మేరు కులస్తులందరూ సోమలక్ష్మీ పద్మ, తదితరులు పాల్గొన్నారని వారు తెలిపారు.

ప్రభాకర్‌రెడ్డి కుటుంబానికి చేయూత

రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందజేత




నవతెలంగాణ-శాయంపేట

2014 బ్యాచ్‌కి చెందిన దుండిగల్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న 2014 బ్యాచ్ (తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్) వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. వెల్ఫేర్ సొసైటీ తరఫున ప్రభాకర్ రెడ్డి బ్యాచ్‌మేట్స్ అందరూ కలిసి రూ.25 లక్షల నగదు జమ చేశారు. ఆయన కూతురు అక్షయ రెడ్డి పేరు మీద మ్యూచువల్ ఫండ్స్ రూపంలో రూ.20 లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేసి ప్రభాకర్ రెడ్డి భార్య లక్ష్మీ ప్రసన్నకు ఆదివారం హైదరాబాదులోని హయత్‌నగర్ లో అందజేశారు. రూ.5 లక్షలను ప్రభాకర్ రెడ్డి తల్లిదండ్రులకు అందజేశారు. ఈకార్యక్రమంలో 2014 బ్యాచ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు టాటా శ్రీధర్, రామకష్ణ, శ్రీనివాసులు, ఎస్ఐలు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మనోజ్ గౌడ్ ఎన్నిక


నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూజారి మనోజ్ గౌడ్‌ను ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో జిల్లా కౌన్సిల్‌లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన కడారి భోగేశ్వర్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన స్థానంలో మొదటి కార్యదర్శిగా ఉన్న పూజారి మనోజ్‌గౌడ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈసం దర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి మనోజ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహక రించిన రాష్ట్ర, జిల్లా సీనియర్ నాయకులకు, రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులకు, మండల బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నన్నారు. అనంతరం కొన్ని తీర్మానాలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈకార్య క్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు వి.అజయ్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు జె స్వామి,కార్యదర్శి ఈదుల వీరాస్వామి, వె లుపుల రవీందర్, విష్ణువర్ధన్,వరంగల్, ఖిలా వరంగల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు,బెల్లం కొండ పూర్ణచందర్,. రమేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో యాష్‌దేవ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు మాంపల్లి జాన్సన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. పుస్తకాలు పంపిణీ చేయడం వలన తెలుగు బాపిస్ట్ సంఘస్తులు హర్షం వ్యక్తం చే శారు.ఈకార్యక్రమంలో స్థానిక ఫాస్టర్ ప్రీతి, సంఘ అధ్యక్షుడు గోవింద్ రమేష్, గోవిందు రాకేష్, అర్జున్, దయాకర్, సుగుణాకర్, హోలియా, కృష్ణవేణి సంఘస్తులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-పెద్దవంగర

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును హన్మకొండలోని సర్వ్యాట్ హౌస్ లో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, చిట్యాల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎండీ రహీముద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్దవంగర మండలంలోని అన్ని గ్రామాలకు దళిత బంధు పథకాన్ని వర్తింపచేయాలని నాయకులు మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. మంత్రి కలిసిన వారిలో నాయకులు చిలుక బిక్షం, చిలుక సోమయ్య, పస్తాల వెంకటయ్య, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి దేశెట్టి వెంకటేష్, చిలుక పవన్, జలగం జంపయ్య, సుంకరి ఎల్లయ్య, జలగం యాకయ్య, చిలుక సిద్దు, చిలుక మహేష్, చిలుక సతీష్ తదితరులు ఉన్నారు.

కొత్తపేటలో హథ్ సే హథ్ జోడో కార్యక్రమం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయితీలో హథ్ సే హథ్ జోడో కార్యక్రమంలో భాగంగా ఆదివారం గడప గడపకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ప్రవేశ పెట్టిన వరంగల్ రైతు డిక్లరేషన్, ప్రియంకా గాంధీ ప్రవేశ పెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌ల కరపత్రాలు పంపిణి చేసి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలుపించవల్సిందిగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు ఎంఏ జలీల్, మండల పార్టీ ప్రచార కార్యదర్శి, ఎంపిటిసి మోహన్ జీ బానోత్, మండల నాయకులు బొమ్మ కంటి రాంబాబు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు చాట్ల సంపత్, జగ్రావుపేట సర్పంచ్ కారం భాస్కర్, మధుకర్ రాజు, రామ చంద్రాపురం గ్రామ శాఖ అధ్యక్షులు దుదిమెట్ల మోహన్ రావు, వెంకట్ చారి, రాజు, సురేష్, రామ్మూర్తి, రఘు, రమేష్, గడ్డి శ్రీనివాస్, రమణయ్య, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన భద్రయ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణ కుటుంబాన్ని జాతీయ మానవ హక్కు చట్టం ద్వారా అవినీతి అక్రమాలను వెలికితీసి భూ కబ్జాల బాగోతాలను సమాజం దృష్టికి తీసుక వచ్చిన ఆర్టిఐ ఉద్యమకారుడు, రిటైర్డ్ ఎంపీడీవో హత్యకు గురైన నేపథ్యంలో జనగామ జిల్లా అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్‌తో కలిసి ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి రామకృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పించిన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ విచారణ వేగవంతం చేసి కఠిన చర్యలు విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. అసలు సూత్రధారులు బయటకు రావాలంటే ఈ కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగించాలని పోలీసుశాఖకు విజ్ఞప్తి వేశారు. ఈ విషయంలో లీగల్‌గా తమ సహాయ సహకారాలు అందిస్తామని మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శాడగొండ రమేష్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు బక్క రవి పాల్గొన్నారు.

ఆనాటి జ్ఞాపకాలు మధురం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట్‌లో 1979-80 బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయులు మోహన్ రావు, విక్రమ్, ఆంజనేయులు,బ్రహ్మాచారి సర్‌లను సన్మానం చేశారు. 43 సంవత్సరంల అనంతరం కలుసుకున్న విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని ఉద్వేగానికి లోనయ్యారు. ఎవరు ఏ స్థాయిలో ఉన్న అందరిని కలిపింది స్నేహమని, చాలా సంవత్సరాల తర్వాత కలుసుకుని తాము ఏం చేస్తున్నారో తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఒకరి అనుభవాలు ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో 50 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ బ్యాచ్ చెందిన జిల్లా నారాయణ మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తన ఉద్యోగాన్ని ప్రారంభించి మేనేజర్ స్థాయికి ఎదిగి రిటైర్డ్ కావడంతో తోటి మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటేశ్వర రావు,రవీందర్, మల్లారెడ్డి, నర్సింహా రాములు, వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, శ్రీనివాసులు, పుష్ప లత, రాజమని, ఛాయా రాణి, సుజాత, యాకం రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

ముదిరాజుల మండల సంఘం అధ్యక్షుడు కుక్కల ఐలయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు



తెలంగాణ ముదిరాజుల బిడ్డలపై కౌశిక్ రెడ్డి అనుచత వ్యాఖ్యలు చేసినందుకు ముదిరాజులకు తక్షణమే ఎమ్మెల్సీ అయిన కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ముదిరాజుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కుక్కల ఐలయ్య గువ్వ శ్రీను డిమాండ్ చేశారు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ర్యాలీగా నిర్వహించి ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ జిల్లాలో ముదిరాజ్ బిడ్డ ఆయన జర్నలిస్టుపై ఆయన అనుచితవ్యాఖ్యలు చేయడం సరైనది కాదని ముదిరాజు కుల బిడ్డలను చిన్నచూపు చూడటం ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డికి సమంజసం కాదని ముదిరాజ్ కుల బిడ్డలు ఆవేదన వ్యక్తం తెలిపారు.ఆయన చేసిన వాక్యంలో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముదిరాజులు తిరగబడితే కౌశిక్ రెడ్డి ఎక్కడ ఉంటాడో తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బత్తిని మల్లయ్య ముదిరాజ్, యూత్ మండల అధ్యక్షుడు దుస యాకయ్య, సొసైటీ అధ్యక్షులు కోల సోమయ్య నారా బోయిన మల్లయ్య, నాయకులు కోల సుధాకర్, ఉప్పలయ్య, యాకయ్య, రమేష్, వజ్జల యాదగిరి ఇంధ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్ల ప్రాక్రియను వెంటనే చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం కోరారు ఆదివారం మానుకోట సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉపాధ్యాయుల పని సర్దుబాటును పారదర్శకంగా చేపట్టాలి అన ఉపాధ్యాయ ఖాళీ పోస్టులలో విద్యా వాలంటీర్లను నియమించాలి అని కోరారు బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించి ఈనెల 26నకోర్టు తీర్పు ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వం తరపున న్యాయస్థానానికి ప్రభుత్వ న్యాయవాదిని పంపి, సత్వరమే ఈ సమస్య పరిష్కరించబడేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియ జరగక చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు ఉండి, ఎంతోమంది పేద విద్యార్థిని, విద్యార్థులకు విద్య అందక వారు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ అంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపు లేదని, ఇంత దయనీయమైన స్థితిని స్వతంత్రానికి పూర్వం నుండి ఎప్పుడు చూడలేదన్నారు. విద్యా పరిరక్షణ ద్వారానే సామాజిక చైతన్యం పెంపొందించబడి ప్రజలు చైతన్యవంతులు అవుతారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లాలో చేపట్టబోయే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎక్కడైతే తక్షణమే ఉపాధ్యాయుల అవసరముందో, అక్కడ మాత్రమే ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేపట్టి, ఆయా విద్యార్థిని, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నష్టం జరగకుండా, ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల స్థానంలో, కనీసం విద్యా వాలంటీర్ల నియామకం చేపట్టైన, పేద బిడ్డలకు న్యాయం చేయాలన్నారు. కొన్ని తరగతులకు సంబంధించి, పాఠ్యపుస్తకాలు రానందున ఆయా తరగతులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, త్వరితగతిన పాఠ్యపుస్తకాలను తెప్పించాలన్నారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల మైన మనం, పారదర్శకంగా పని విధానాన్ని కొనసాగిస్తూ, ప్రభుత్వ విద్యా పరిరక్షణ మన ప్రాథమిక విధిగా గుర్తించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు తండా. సదానందం, సోమ గోవర్ధన్ జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్యఎండి. సైదులు పాషా, బలాస్టి రమేష్ వి.సువర్ణ. జిల్లా కార్యదర్శులు సోమ విష్ణువర్ధన్, కొమిర. ఉప్పలయ్య ఎస్.సైదులు రెడ్డి,కొలుపుల శ్రీనివాస్, మహబూబాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ ఉపేందర్ సజ్జనం విద్యాసాగర్‌లు పాల్గొన్నారు.

కనువిందు చేస్తున్న ఆరుద్ర పురుగులు

నవతెలంగాణ-కొత్తగూడ



వర్షాకాల ప్రారంభంలో తొలకరి వర్షానికి రైతులు దుక్కులు చదివిన చేస్తుండటంతో రైతు నేస్తాలయిన ఆరుద్ర పురుగులు కనువిందు చేస్తుంటాయి. ఆదివారం మండలంలోని గుండంపల్లి గ్రామపంచాయతీ పరిధి గుడి తండా సమీపంలో ఓ రైతు దుక్కి దున్నుతున్న సందర్భంలో ఆరుద్ర పురుగులు కనిపించి కనువిందు చేశాయి. దీంతో పక్కనున్న గ్రామస్తులు పంట పొలాల్లో దున్నుతున్న రైతులు ఆరుద్ర పురుగులను పట్టుకొని ఆసక్తిగా తిలకించారు.

అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడాలి : పీవైఎల్

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బాలాజీ పేట, గంధంపల్లి, వెంకట్రాంపురం గ్రామాలలో ఈ నెల 29న బయ్యారంలో జరుగు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా మహాసభను, జులై 4, 5 తేదీలలో ఇల్లందులో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం మండల అధ్యక్షులు గుడిబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి అడిగే సురేష్‌లు మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి ఎన్నో అవంతరాలను ఎదుర్కొని సమాజ స్థాపన లక్ష్యంగా జరుగుతున్న పోరులో తమ వంతు పాత్రను పోషిస్తుందని, దేశభక్తికి సాహసానికి మారుపేరుగా నిలిచిన భగత్ సింగ్, రాజపూర్, సుకుదేవ్, ఆజాద్, అల్లూరి వరసత్వాన్ని పునికి పుచ్చుకొని సామ్రాజ్యవాద పెట్టుబడుదారి భూస్వామ్య దోపిడి దౌర్జన్యాలకు మరియు సమాజంలో జరిగే రకరకాల చెడు వ్యసనాలకు అశ్లీల సాహిత్యలకు మత్తు పానీయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూ వస్తుందని తెలిపారు. దేశంలో నాటి నుండి నేటి వరకు జరుగుతున్న పోరాటాలలో క్రియాశీలక పాత్రను పోషిస్తూ అనేక అసమాన త్యాగాలను చేసిందని, అనేక మంది యువ అమరవీరులు అందించిన ఆశయల వెలుగులో నిరంతరం సామాజిక, రాజకీయ అభివృద్ధి కోసం యువతరాన్ని మరింత చైతన్య పరచేందుకు ఈ మహాసభలను జరుపుకుంటుందనీ వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో యువతరం కీలకపాత్ర పోషించిందని నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రధాన జెండాతో తెగించి కొట్లాడి 1200 మంది ఆత్మ బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర నేడు దొరల పాలనలో బందీ అయిందన్నారు. నేడు రాబందుల రాష్ట్రంగా మారిందని, 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు 5 లక్షల అప్పుల కొంపగా మారిందని అన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రమై ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి అవకాశాలు లేక యువతరం మత్తు పానీయాలకుఅలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని, దీనంతటికీ కారణం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను ప్రజాస్వామ్యక వాదులను అణిచివేయడానికి పూనుకుంటున్నారని వారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యువతరం నడుం బిగించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉపాధి, ఉద్యోగ, అవకాశాల కోసం ఈ దోపిడీ వ్యవస్థ మార్పు కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి అన్వేష్, నిరంజన్, సైదులు, ఏర్ని వెంకటేష్, జే.అన్వేష్, కొత్త సికేస్, ఇస్లావత్ మంగీలాల్, సూరబోయిన లక్ష్మీనారాయణ, అజ్మీర రాజు, కందుకూరి వీరన్న, సంతోష్ పాల్గొన్నారు.



భోజన కార్మికులకు వేతనాల పెంపును అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి ప్రకటించారని, ఆనాటి నుండి వేతనాల పెంపును అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం వేముల రుజన్య అధ్యక్షతన జరిగిన మిడ్డే మీల్స్ యూనియన్ జిల్లా విస్తత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా 2 వేల రూపాయల మేర వేతనాల పెంచుతున్నట్లు 2022 మార్చి లో అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి 2023 ఫిబ్రవరిలో జీవో విడుదల చేశారని కానీ నేటికీ పెంచిన వేతనాలు అమలు కావడం లేదని విమర్శించారు. నూతనంగా ప్రకటించిన మెనుకు బడ్జెట్ కేటాయించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని లేదా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని కోరారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రమాద భీమాసౌకర్యం కల్పించాలని లేని యెడల జూలైలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) నాయకులు సుజాత, యాకమ్మ రాధిక, సరిత, మమత, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు అన్నారు.ఆదివారం ఎస్ఎఫ్ఐ కురవి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని జ్యోతి బసు మాట్లాడుతూ రాష్ట్ర ఎర్పాటు అయి ఇన్ని సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు పరిష్కారించడంలో విఫలమైంది అని విమర్శించారు. కనీసం ప్రభుత్వ పాఠశాలలో వాచ్ మెన్‌లు లేక విద్యార్థులకు భద్రత కరువు అయింది అన్నారు. పాఠశాలల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకుండా కాలక్షేపం చెస్తుంది అన్నారు. దానితో పాటు ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలు తమ ఇష్టా రీతిగా ఫీజులు తీసుకుంటూ,పేద విద్యార్థులకుచదువు అందని ద్రాక్షగా మార్చుతున్నాయి అన్నారు. కావున మహ-బాద్ జిల్లాలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులు ఈ ముట్టడీలో పాల్గొనాలని జ్యోతి బసు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శుల కొలిపాక వీరెందర్, నిమ్మిశెట్టి మురళి మండల నాయకులు గణేష్, వాసు, జశ్వంత్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

రైతుల మేలుకోరి విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని పాంనూర్ గ్రామంలో ఆదివారం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మధ్యగా విద్యుత్ స్తంభాలు డీఈ హుస్సేన్ నాయక్, ఏడీఈ సత్య నారాయణ సూచన మేరకు ఏఈ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు కొత్త రుణాలను వెంటనే ఇవ్వాలి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

రైతులకు ఇచ్చిన మొత్తం రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలి. రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు సబ్సిడీలపై సరఫరా చేయాలని కల్తీ నీహరించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన రోహిణి కార్తె దాటిపోయినప్పటికీ విత్తనాలు ఎరువులు, రుణాలపై క్షేత్ర స్థాయిలో ప్రభుత్వాలు రైతాంగానికి బ్యాంకు రుణాలతో పాటు విత్తనాలు. ఎరువులు, అందుబాటులో ఉంచాలి. ప్రణాళిక ప్రకటించలేదు గతంలో మొక్కజొన్న వద్దని. వరి వేయవద్దని రైతులను గందరగోళపరిచారు. నీటి సరఫరాను బట్టి ఏ ప్రాంతంలో ఏ పంట పండించాలో వ్యవసాయ శాఖ ఇప్పటికి ప్రకటించలేదు. ప్రారంభంలోని విత్తనాలు సిద్ధం చేయాలి ఏ పంటకైనా విత్తనాలే కీలకం ఉత్పాదకం నాణ్యమైన విత్తనంతో 30% అధిక దిగుబడి వస్తుంది గతంలో రైతు తనకు కావలసిన విత్తనాన్ని తన సాగు భూముల్లోనుంచే ఉత్పత్తి చేసుకునేవాడు. విత్తన ఉత్పత్తిదారుడైన రైతును కార్పొరేట్ సంస్థలకు వినియోగదారునిగా చేశాయి. గతంలో ప్రభుత్వ సంస్థలైన తెలంగాణ బంధీలయ్యాయి స్థానిక కావేరి నూజివీడు విత్తన కమిటీ విత్తన కంపెనీలు కూడా కార్పొరేట్ కంపెనీలకు దళారులుగా తయారయ్యాయని అన్నారు. ఈ పరిస్థితిని నివారించాలి. తక్షణమే గ్రామా యూనిట్‌గా తీసుకొని ఎవరికి ఏ విత్తనం కావాలో ఎరువులు ఎంత అవసరమో. పెట్టుబడి కావాల్సిన రుణసౌకర్యం తక్షణమే రైతులందరికీ అందివ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులతో పాటు పోడు సాగుదారులందరికీ ఇన్పుట్ సబ్సిడీలు. పంట నష్టపరిహారం. పంట రుణాలు తక్షణమే అందజేయాలి. అన్ని రకాల విత్తనాలను సబ్సిడీలపై ఇవ్వాలని. క్రిమిసంహారక మందులు సరఫరా చేసిన కంపెనీలను. అమ్మిన వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. రైతుల పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను ఆర్.బి.ఐ నిబంధన మేరకు రైతాంగానికి 18 శాతం పంట రుణాలు వెంటనే అందజేయాలి. సమగ్ర పంటల బీమా పంటలన్నింటికీ వర్తింపజేయాలి. పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట సిపిఎం మండల రైతు సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి ఉన్నారు

గోశాల ఆధ్వర్యంలో లేగ దూడలు పంపిణీ

తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని సొలతండ గ్రామపంచాయతీలో10 మంది రైతులకు లేగ దూ డలు అందించినట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ తెలిపాడు సొల తండా గ్రామానికి చెందిన పదిమంది రైతులకు ఆ గ్రామ సర్పంచ్ దారం సోతు మాంగియా నాయక్‌తో కలిసి ఆదివారం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం వివిధ గ్రామాలలో గోవులను అందించే కార్యక్రమం తీసుకుందామన్నారు. గ్రామ సర్పంచ్ కానీ గ్రామ ప్రజాప్రతినిధులు స్థానిక రైతులు ఎవరైనా పశువులను కబేలాలకు తరలించినట్లు గోశాల ఫెడరేషన్ కు తెలియజేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి. తరలిస్తున్నటు వంటి సమాచారం తెలియజేసిన గ్రామస్తులైన ఎవరికైనా సరే తగిన ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుంది పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోశ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ గోశాల వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ గుగులోత్ రవీందర్ నాయక్, గ్రామ సర్పంచ్ ధరంశోత్ మంగ్య నాయక్ రైతులు పాల్గొన్నారు.

టీడీపీని సంస్థాగతంగా పటిష్ఠం చేయాలి

మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రతీ కార్యకర్త ఐక్యత కల్గి, కష్టపడి పనిచేయాలని నైతిక బలంతో ముందుకు సాగాలని, గ్రామ గ్రామాన గడపగడపకు తెలుగు దేశం పార్టీని తీసుకెళ్లి సంస్థాగతంగా పటిష్ఠం చేయాలని వరంగల్ పార్లమెంటు పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నపెండ్యాల గ్రామంలోని బీవైజీ గార్డెన్‌లో నియోజక వర్గ స్థాయి సమావేశం నియోజక వర్గ ఇంచార్జీ పుట్ట రజనీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను పునికి పుచ్చుకొని విజన్ ఉన్న నేతగా నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. తెలుగు దేశం పార్టీతోనే ప్రజల కష్టాలు తీరుతాయని, ఒడిదొడుకులు ఎదుర్కొని పార్టీని స్థిరంగా కొనసాగించేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గట్టు ప్రసాద్ బాబు, తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఇమామ్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కష్టారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాపర్తి యాకయ్య, బత్తిని ఎల్లయ్య గౌడ్, మాదిరెడ్డి ధర్మారెడ్డికనుక చారి, కలకోట రమేష్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

సీఏలపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా

నవతెలంగాణ-పాలకుర్తి

దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేసిన సీఏలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, సీఏలపై వేసిన సస్పెన్షన్ ఎత్తివేయాలని సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పాలకుర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పాలకుర్తిలో జరిగిన దశాబ్ది వేడుకల్లో సీఏలు పాల్గొని ముందస్తుగా ఫంక్షన్ హాల్ నుంచి బయటకు వెళ్లినందుకు, సంఘం నాయకులను బాధ్యులు చేస్తూ పదిమందిపై సస్పెన్షన్ వేశారని ఆయన తెలిపారు. సమగ్రమైన సమాచారం తీసుకోకుండా సీఏలను బాధ్యులు చేస్తూ తీసుకున్న నిర్ణయం సరైంది కాదని అన్నారు. సీఏల సేవలను గుర్తించకుండా రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొద్దిమంది చెప్పుడు మాటలు విని సీఏలను సస్పెండ్ చేసేందుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. పాలకుర్తి మండలంలో ముగ్గురు, కొడకండ్ల మండలంలో ముగ్గురు, దేవరపుల మండలంలో నలుగురు సస్పెన్షన్‌కి గురయ్యారని, ఈ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. చెప్పుడు మాటలు విని తొందరపాటుగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని, ఇప్పటికైనా పునరాలోచన చేసి సీఏలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని అనేక వత్తిళ్లకులోనై ఐదు నిమిషాల ముందు సమావేశాల్లోంచి బయటికి వెళితే ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు. ఉన్నత అధికారులను ఫంక్షన్ హాల్ లోంచి బయటకు వెళ్లకుండా కాపలాగా ఉంచారని, గేటుకు తాళాలు వేయించారని, ఇదేం సంస్కృతి అని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు గడీల పాలనను, నియంతృత్వ నిరంకుశ పాలనను గుర్తు చేస్తున్నాయని విమర్శించారు.

పోడు సాగుదారులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వం పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇస్తున్న నేపథ్యంలో అర్హులైన వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. మండల పర్యటనలో భాగంగా ముత్తితండా గ్రామానికి వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు వివిధ సమస్యల పరిష్కారానికై గిరిజన సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24వ తేదీ నుండి పోడు రైతులకు హక్కు పత్రాలు పంపిణీ చేస్తా మని ప్రకటించి, పంపిణీ చేయకపోవటానికి కారణాలను రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ముత్తి తండా పిఎస్ స్కూల్‌కు 2012-13 సంవత్సరంలో పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు కాగా, పూర్తి చేయకుండానే కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేసి నిధులు డ్రా చేసుకున్నారని దానిపై జరిపి, గదుల నిర్మాణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాఠశాల కమిటీ చైర్మన్ భూక్య శ్రీను నాయక్, గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు గుగులోత్ నాగేష్, భూక్య బద్రు, ఆర్ మోహన్ సింగ్, రమేష్,శ్రీను, బిక్కు, పోమియ పాల్గొన్నారు.



కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా సతీష్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా పిట్టల సతీష్‌ను నియమిస్తూ రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పెట్టం నవీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పిట్టల సతీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ శాసనసభ్యులు, పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి, కెపిఆర్ఐటి విద్యాసంస్థల వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ కు కతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును ప్రజలకు చేరవేసే విధంగా తన వంతు కృషి చేస్తానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారని చెప్పారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం వనపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి కానుగంటి ఆంజనేయులు తల్లి కానుగంటి ఎల్లమ్మ ఆదివారం తుదిశ్వాస విడిచారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారిపార్థివ దేహానికి పూలమాలవేసి సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిళ్ల నర్సయ్య నివాళులర్పించారు. వీరితో పాటు వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మన్నె యాదవ రెడ్డి ముదుపు ముదు తుడి రవి తుడి శ్రీను సుంచు ఆంజనేయులు. కే శంకర్ తుడి నరసింహులు ఏ ఉపేందర్ జి వెంకటరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత లేగ దూడలు పంపిణీ

నవతెలంగాణ-కొడకండ్ల

గోల పెంపకం దేశానికే ఆదర్శవంతమని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పది మంది రైతులకు ఉచితంగా లేగదులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను పూజించడం మన ధర్మం అని గోవుల పెంపకం వల్ల గోవుల పేడ మలమూత్రాల ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చని అన్నారు. గోవులను పూజించడం మన ధర్మం అని ప్రతి రైతు తమ ఇండ్లలో గోవులను సంరక్షించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లేష్ దాస్ మహారాజ్ జనగామ జిల్లా గోశాల అధ్యక్షులు యాకూబ్ నాయక్ మండల గోశాల అధ్యక్షులు రాములయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ జెండా ఎగరవేస్తాం జిలకర రవికుమార్

నవతెలంగాణ-కొడకండ్ల



ఈ సంవత్సరం డిసెంబర్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ జెండా ఎగర ఖాయమని పాలకుర్తి నియోజకవర్గం బిఎస్పి పార్టీ అధ్యక్షుడు జిలకర రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మాదిగలు బీసీలు అందరూ ఏకమై దొరల పాలనకు చిమర గీతం పాడి పాలకుర్తి నియోజకవర్గం లో బిఎస్పీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యమని సిసి రోడ్లు మోరీలు వేస్తే అభివృద్ధి అని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో ఇంకా అభివృద్ధి కావలసింది చాలా బోలెడు ఉన్నాయని మంత్రి దృష్టి పెట్టి ప్రజల అవసరాలకు అనుగుణంగా మినీ ఇండస్ట్రీ లాంటివి ఏమైనా ఏర్పాటు చేస్తే తప్ప నిరుద్యోగ సమస్య తీరని ఈ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి లేక యువత పక్కదారి పడుతున్నారని ఇప్పటికైనా మంత్రి స్పందించి పాలకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల్లో చిన్న చిన్న మినీ ఇండస్ట్రీలు ఏర్పాటు చేస్తే అభివద్ధి సాధ్యమవుతుందని నిరుద్యోగులకు కూలీలకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో యువత ఎక్కువగా బీఎస్పీ పార్టీపై ఆకర్షితులవుతున్నారన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ల,వెలమల రాజ్యం వద్దు రామరాజ్యం ముద్దు :

జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బీరప్ప

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్రంలో వెలమలు రెడ్లు ఏలుతున్నందువల్లే మిగులు రాష్ట్రంగా ఉన్న లక్షల కోట్లు అప్పు చేసిందని జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బేజారి బీరప్ప ధ్వజమెత్తారు. ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటికి బిజెపి మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో 9 సంవత్సరాలలో సాధించిన విజయాలు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి వైఫల్యాలను కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన పక్కదారి పట్టిస్తున్నాడని అన్నారు. వెంటనే ఈ అవినీతి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. అలాగే మండల ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఇప్పటివరకు కాంగ్రెస్ టిడిపి టిఆర్ఎస్ సిపిఐ సిపిఎం లకు ఓటు వేశారని ఈసారి మాత్రం ఒక్కసారి కమలంకు వేసి డబుల్ ఇంజన్ సర్కార్ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. అలాగే మండలంలో జరుగుతున్న టిఆర్ఎస్ పార్టీ నాయకుల హత్య రాజకీయాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ దొంతుల చంద్రమౌళి, చిమ్ముల నరేందర్ రెడ్డి, పెండెం నాగేష్, సందెల రాములు, ఊట్కూర్ కిషన్,మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, మండల నాయకులు గడ్డోజు రవి, జంజాల సురేష్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా బీఆర్ఎస్ పార్టీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో వివిధ ప్రమాదలలో మతి చెందిన ఆరుగురికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బిఆర్ఎస్ బీమా చెక్కులు అందజేశారు. ఆదివారం మానుకోటలో క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చెక్కులు అందజేశారు. చనిపోయిన ఆరుగురు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నందున వారికి ఇన్సూరెన్స్ చెక్కులు మంజూరు అయ్యాయి.రోడ్డు ప్రమాదంలో ఏం గురుమూర్తి చనిపోగా ఆ చెక్కును వారి కుటుంబ సభ్యురాలు బుచ్చమ్మకు అందజేశారు. పి. శ్రీపాల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కుటుంబ సభ్యులు పి. మోహన్‌రెడ్డికు 2,00,000/- రూపాయల చెక్కును అందజేశారు. ఎం. శ్రీను మృతి చెందగా కుటుంబ సభ్యులు ఎం. లలితకు 2,00,000/- రూపాయల చెక్కును అందజేయశారు. డి. శంకర్ పిడుగు పాటు ప్రమాదం లో మతి చెందగా కుటుంబ సభ్యులు డి. జ్యోతికు 2,00,000 /- రూపాయల చెక్కును అందజేశారబి. సురేష్ బావిలో పడి మృతి చెందగా కుటుంబ సభ్యులు బి. బుజ్జికు 2,00,000 /- రూపాయల చెక్కును అందజేశారబి. వీరన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా కుటుంబ సభ్యులు బి. శ్రీనుకు, 2,00,000 /- రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండలగ్రామ భారాస నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన నిర్మలా రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్య కుటుంబాన్నీ ఆదివారం సాయంత్రం టిఆర్ఎస్ ఆవిర్భావ నాయకురాలు సంధి నిర్మల రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దళిత జాతికి రామకృష్ణయ్యను హత్య చేయడం దారుణం అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వవ ఉద్యోగులైనటువంటి వారు ప్రజలక్కు న్యాయం తప్పుదోవ పట్టించడంలో రాజకీయ నాయకుల హస్తం ఉండడంతోనే సాధ్యమవుతుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల పై విచారణలు చేపట్టి ప్రజల పక్షాన నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉండాలని కోరారు.

సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేస్తూ జీవో జారీ చేయడంతో దళితులు సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 1100 మందికి దళిత బంధు నిధులను విడుదల చేస్తున్నట్టు జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవెల్లి కృష్ణ, ఎడవెల్లి నాగన్న, ఎడవెల్లి రమేష్, గాదెపాక కృష్ణ యాకయ్య, గాదే పాక యాదగిరి, గాదపాక,శ్రీనివాస్,ఎడవెల్లి ప్రశాంత్, ఎడవెల్లి సోము, సునీత, ప్రభంజన్, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని తహరాపూర్ గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పెద్దకోడపాక మత్స్య సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ కుక్కల తిరుపతి, కుల పెద్దలు కుక్కల శంకరయ్య, నిమ్మల రాజయ్యలు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలుగు తీస్తూ సమాజానికి తెలియపరిచే జర్నలిజం వృత్తిలో ఉండి ఓ ప్రైవేట్ ఛానల్‌లో పనిచేస్తున్న ముదిరాజును అక్రమంగా బంధించి, పరుష పదజాలంతో అతన్నే కాకుండా మొత్తం ముదిరాజ్ జాతిని తిట్టడం ముదిరాజులు అందరిని అవమానపరిచినట్లే అని తెలిపారు. ఎవరైనా తప్పులు చేస్తే లీగల్‌గా చూసుకోవాలి కానీ, జాతిని తిట్టి అవమానపరిచే మాటలు అనకూడదని, ఎమ్మెల్సీ పదవిలో ఉండి కూడా ముదిరాజ్ జాతిని అవమాన పరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ముదిరాజులను దూషిస్తే, యావత్తు జాతి చేతులు ముడుచుకొని కూర్చొని ఊరుకోదని, తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముదిరాజ్ జాతికి బెషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కల రవి, సతీష్ సంతోష్, మహేష్, బండారి పైడి, తక్కల్ల భాస్కర్, దాసరి నరేష్, తిరుపతి, రాజు, సమ్మయ్య, దినేష్, కుమార్ పాల్గొన్నారు.

డబల్ ఇంజన్ సర్కారు జెండా ఎగరవేయడం ఖాయం

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పుల్యాల నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో బిజెపి అధికారం చేపట్టి డబల్ ఇంజన్ సర్కార్ జెండా ఎగురవేయడం ఖాయమని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పుల్యాల నరేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలన విజయవంతం కావడంతో మహాజన్ సంపర్కాభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమం ఆదివారం కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవీందర్ రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి మోడీ అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పడతారన్నారు. బిజెపి కార్యకర్తలు కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ, నాయకులు బాసాని విద్యాసాగర్, సంజీవరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-దామెర

దామెర మండలం లేదెళ్ళ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ .మొబైల్ మెడికేర్ యూనిట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ సహకారంతో లాదెళ్ల పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ కుక్క శ్రావన్య అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామంలో తరచుగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరానికి దాదాపు 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు. మూత్ర పరీక్షలు కూడా అవసరం ఉన్నవారికి చేసినట్లు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేసినట్టు తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో డాక్టర్ ఖాళి ప్రసాద్, డాక్టర్ రాకేష్, డాక్టర్ కే.సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఆనంద్, డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ అజిత్ అహ్మద్, డాక్టర్ నికిత్ దామర గ్రామ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీపాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

బీఆర్ఎస్ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలి - మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి, ఆత్మకూర్

నవతెలంగాణ-ఆత్మకూర్



ముదిరాజు కులస్తులపై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను ఆత్మకూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి వద్ద, మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో దహనం చేశారు.జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ డౌన్ డౌన్ పాడి కౌశిక్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ముదిరాజ్ జర్నలిస్టుపై దాడులు చేసి దూషించిన పాడి కౌశిక్ రెడ్డి వెంటనే ముదిరాజ్ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై నినాదాలు చేస్తూ వెంటనే ప్రభుత్వం పాడి కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించి బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు మత్స్య శాఖ చైర్మన్ బయ్య తిరుపతి మాట్లాడుతూ ఖబర్దార్ బిడ్డ పాడి కౌశిక్ రెడ్డి దురంకారంతో ముదిరాజులను దూషిస్తే నీకు నీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. రోజురోజుకు బీసీలపై దాడులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. నీ తప్పులను చూపిస్తుంటే దాడులు చేస్తావా.. ప్రజాస్వామ్య ప్రభుత్వమా.. లేక మనం ఎక్కడ ఉన్నాము. అధికారం ఉందని దాడులు దౌర్జన్యాలు చేస్తే ప్రజలు చూస్తున్నారు. నీకు బుద్ధి చెప్పే సమయం వస్తుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పాడి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం ముది రాజుల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి,ప్రధాన కార్యదర్శి కుక్కల రఘుపతి, డైరెక్టర్స్ బయ్య కుమారస్వామి,గుండెబోయిన శ్యామ్, కుమార్, శ్రీనివాస్, సంఘ పెద్దలు బయ్య పైడి, సాగర్, ఉడుత మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ బొడ్డుపెల్లి రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఏసీఎస్ చైర్మన్ మారం రాము కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ వీరభద్రం, కిషన్‌రెడ్డి, కృష్ణారావు, మదార్ హుస్సేన్, సత్యం, భాస్కర్ రెడ్డి, వేణు, నరేందర్, చరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.



ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షుడు హాకిమ్ నవీద్ - ఘనంగా ఏఐఎస్బి 73వ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యను ప్రోత్సహిస్తున్నాయని అఖిల భారత స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్బి) రాష్ట్ర అధ్యక్షుడు హకీం నవీన్ అన్నారు. వరంగల్ నగరంలో ఆదివారం జరిగిన ఏఐఎస్బి 73వ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన హకీం నవీన్ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.ఐ.ఎస్.బి 1951 జూన్ 25 న బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ ఆలోచన విధానంతో సోషలిజం ,శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో గత 72 సంవత్సరాలుగా దేశంలో విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న భారతదేశ నిర్మాణంకై ఉద్యమిస్తు విద్యారంగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుంది అని హకీమ్ నవీద్ అన్నారు. ,రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయకుండా యూనివర్సిటీల అభివద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయనలి లివిమర్శించారు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ నియంతత్వ పాలనను కొనసాగిస్తున్నాయని ఉన్నారు ,రాబోయే రోజులలో ప్రభుత్వ విద్యా సంస్థల పరిరక్షణ కై పోరాటాలను మరింత ఉద్రితం చేస్తు కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలను ఉదతం చేస్తామని ఆయనే తెలిపారు. ఈకార్యక్రమంలో , ఉమ్మడి జిల్లా నాయకులు పెండ్యాల సతీష్, పూర్ణ ,పవన్, రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల వేలేరులో బోధించేందుకు ఫిజిక్స్, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు %tsrsvelair@gmail%కు తమ రెస్యూమ్‌లు పంపించాలన్నారు. ఈ నెల.28 వ రకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బోధన అనుభవం అకడమిక్ రికార్డ్ ఆదారంగా తదుపరి డెమోకు ఎంపిక చేస్తామని ఆయన పేర్కొన్నారు.

సర్పంచ్ భర్తపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట



విద్యుత్ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ విద్యుత్ స్తంభం కూల కొట్టినందుకు సర్పంచ్ భర్త పై కేసు నమోదు అయినట్లు, ఎస్సై తోట మహేందర్ తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని గురజాల సర్పంచ్ గొడిశాల మమత భర్త సదానందం విద్యుత్ అధికారులపై దుర్భాషలాడుతూ నాకు తెలియకుండానే విద్యుత్ స్తంభాన్ని ఎలా వేశారని అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ, ఇష్టానుసారంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్‌తో విద్యుత్ స్తంభం కూలగొట్టడంతో ఎన్‌పీడీసీఎల్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయినట్లు ఎస్సై తెలిపారు.

అంకెలు కాదు బంతులతో ఉత్సాహం

ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జులై 1 అంతర్జాతీయ చార్టెడ్ అకౌంట్ దినోత్సవం అని పురస్కరించుకొని ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ రాయబారపు హరికృష్ణ ఆధ్వర్యంలో ఎల్బీ కళాశాలలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాంచ్ లోనే శిక్షణ పొందుతున్న నూతన చార్టెడ్ అకౌంట్స్ స్టూడెంట్స్ వర్సెస్ సీఏలు నాలుగు జట్లుగా విభజించి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పది ఓవర్లకుగాను నిర్ణయించిన ప్రాతిపదికన ఫైనల్‌లో సీఏ స్టూడెంట్స్ జట్టు గెలుపొందినట్లు ఆయన తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులకు జూలై ఒకటో తేదీన బ్రాంచ్ కార్యాలయంలో బహుమతులు ప్రధానం చేస్తారని ఈ సందర్భంగా హరికృష్ణ తెలిపారు.

